ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
మంగళవారం, 3 సెప్టెంబరు 2024



తీయని గణపతి.. పూతరేకులతో రూపుదిద్దుకుంటున్న బొజ్జ గణపయ్య



పొదలకూరు రోడ్డులో అమ్మకానికి సిద్ధంగా ప్రతిమలు

గణపయ్యలు సిద్ధం!

చవితి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

చవితి సంబరాలకు బొజ్జ గణపయ్యలు ముస్తాబవుతున్నారు. ఈ నెల 7వ తేదీ పండుగ రోజున వాడవాడలా విఘ్నేశ్వరులను పూజించేందుకు యువత పోటీపడి మరీ ఏర్పాట్లు చేస్తోంది. విగ్రహాలు కొనుగోళ్లు, మండపాల అలంకరణ పనులను ఇప్పటికే ప్రారంభించి, పూర్తి చేస్తున్నారు. చవితి ఉత్సవాల్లో ప్రతి ఇంటిని భాగస్వామ్యం చేస్తూ చందాలు సేకరిస్తున్నారు. చవితి వేడుకల అనుమతులకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో ద్వారా అందించే ఏర్పాట్లు చేయడం హర్షణీయం. ఆర్నెల్లుగా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కొంతమంది కళాకారులు రేయింబవళ్లు శ్రమించి, విగ్రహాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నెల్లూరు నగరం సహా జిల్లావ్యాప్తంగా అన్ని కూడళ్లలో వేల సంఖ్యలో గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మండపాల్లో 4 నుంచి 15 అడుగుల ప్రతిమలను కొనుగోలు కొలువుదీర్చుతున్నారు. ఈ ఏడాది దాదాపు బొమ్మల ధరలు రూ.4వేల నుంచి రూ.లక్షకుపైగా ధరలు పలుకుతున్నాయి. భారీ కూడళ్లలో ఏర్పాటు చేసే ప్రతిమలకు రూ.లక్ష నుంచి 3లక్షల వరకు నిర్వాహకులు వెచ్చిస్తున్నారు. నెల్లూరులోని సీఎంఆర్ షాపింగ్‌మాల్ యాజమాన్యం పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఆత్రేయపురం పూతరేకులు (స్వీట్)తో భారీ ప్రతిమ తయారీకి శ్రీకారం చుట్టారు. అలాగే ప్రతి ఇంటా మట్టి గణపతులను పూజిస్తుండటంతో ఆ మేరకు చిరు కళాకారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు నెల్లూరు నగరంలో సినిమా సెట్టింగ్ స్థాయిలో గణేష్ మండపాలు ముస్తాబు చేస్తున్నారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ లైటింగ్, డెకరేషన్ చేస్తున్నారు.

- నెల్లూరు (సాంస్కృతికం)

● అనుమతి తప్పనిసరి

నెల్లూరు (జడ్పీ) : చవితి వేడుకల్లో గణేష్ మండపాల ఏర్పాటుకు విద్యుత్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఈ విజయన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండపాలకు కనెక్షన్ కావలసిన వారు తమ కార్యాలయాలకు వెళ్లి ఫీజులు చెల్లించి అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే మండపాలలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏఈలు కూడా తనిఖీలు నిర్వహించి అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లకు సమీపాన మండపాలు వేయవద్దని సూచించారు.



నెల్లూరు నగరంలో తుది మెరుగులు దిద్దుకుంటున్న గణనాథులు



ఏం ఉంది! : సినిమా సెట్టింగ్‌ను తలపిస్తున్న మండపం



గణేశుడిని రంగులతో ముస్తాబు చేస్తున్న కార్మికుడు

మరో బెజవాడ కానీయొద్దు!

ఎటుచూసినా నీరే.. ఇంట్లో నుంచి బయటకు అడుగు బయటపెట్టలేని దుస్థితి. తిందామంటే తిండి లేదు.. తాగుదామంటే నీరు లేదు. చివరకు విద్యుత్ కూడా లేక చీకట్లో మగ్గిపోవాల్సి వచ్చింది. 2015లో వారం పాటు నెల్లూరు నగర ప్రజలు అనుభవించిన కష్టాలివి. వారం రోజులు శ్రమించి నీటిని నగరం నుంచి బయటకు పంపినా సాధారణ జనజీవనం నెలకొనేందుకు కొన్ని నెలల సమయమే పట్టింది. అప్పటి సీఎం చంద్రబాబునాయుడు మూడు రోజులపాటు నెల్లూరులోనే ఉండి వరద బాధితులకు సహాయ సహకారాలు అందించడాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఇందుకుగల కారణాలను తెలుసుకున్న నాటి సీఎం వెంటనే కాలువలపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. రోజులు.. నెలలు గడిచినా నేటికీ ఆ ఆదేశాలు అమలు కాలేదు.

ఆ తర్వాత ఎన్నో వరదలు వచ్చాయి. కానీ ప్రజలకు మాత్రం కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా గతేడాది డిసెంబరు 4న కురిసిన భారీ వర్షానికి నగరంలో ఎప్పుడూ ముంపునకు గురికాని మాగుంట లేఅవుట్ జలదిగ్బంధంలో చిక్కుకుండి. అడుగుతీసి అడుగు వేయలేనంతగా నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఆక్రమణలతో కాలువలు కుంచించుకుపోయి నీటిపారుదల లేకపోవడమే ఇందుకు కారణమని అప్పటి అధికారులు తేల్చారు. కానీ నేటికీ నివారణ చర్యలు మాత్రం తీసుకోలేకపోతున్నారు.

ఏటా పోటెత్తే వరద దృశ్యాలు ఇప్పటికీ చాలా మందికి కళ్ల ముందు మెదలాడుతుంటాయి. ఆనాటి పరిస్థితి మరోసారి పునరావృతమైతే పరిస్థితేమిటి? అన్నది తలచుకుంటనే ఒళ్లు గగురుపుడుస్తుంది. మరి మరోసారి పునరావృతం కాకుండా నాటి తప్పుల నుంచి పాఠాలు నేర్చుకున్నామా!? అదీనూ లేదు. తాజాగా విజయవాడ నగరం ముంపునకు గురైన నేపథ్యంలో మరోసారి నెల్లూరు నగరం పరిస్థితి చర్చకు దారితీసింది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)



నెల్లూరు గతేడాది డిసెంబరు 4న కురిసిన భారీ వర్షాలకు నీటిపారుదల లేక మునిగిపోయిన మాగుంట లే అవుట్

- మేల్కొనకపోతే మళ్లీ మునకే! ●
- గత అనుభవాలతో పాఠాలు నేర్వని పాలకులు ●
- నెల్లూరులో ప్రమాదకర పరిస్థితులు ●
- ఆక్రమణలతో కుంచించుకుపోయిన కాలువ ●
- చిన్నపాటి వర్షానికే జలదిగ్బంధం ●

నెల్లూరు నగరంలో ప్రధాన పంట కాలువలతోపాటు డ్రైనేజీ కాలువలు దాదాపు రూపుకోల్పోయాయి. కొన్ని పూర్తిగా ఆక్రమణకు గురవగా మరికొన్ని కుంచించుకుపోయాయి. కృష్ణపట్నం కాలువ హరనాథపురం వద్ద సర్వేపల్లి కాలువ నుంచి ప్రారంభమై కాకుపల్లి వరకు వెళుతుంది. సర్వేపల్లి కాలువలోని నీటిని ఈ కాలువ నగరం బయటకు తీసుకెళుతుంది. నీలగిరి సంఘం నుంచి ఇస్కాన్ సిటీ వరకు ఉన్న పీటర్స్ కాలువను ఇరువైపులా ఆక్రమించి భవనాలు నిర్మించారు. చాలా చోట్ల పిచ్చి మొక్కలు, గుర్రపు డెక్కతో నిండిపోయింది. మరో ప్రధానమైన జాఫర్‌సాహేబ్ కాలువ నవబాలదుర్గాదేవి ఆలయం నుంచి నారాయణ రెడ్డి పేట వరకు సాగుతుంది. నగరం మధ్యలో వెళ్లే ఈ కాలువ పూర్తిగా రూపుకోల్పోయింది. ఇక లోలెవల్ కాలువ బెడ్ 7 మీటర్లు ఉండాల్సిందిగా 2 మీటర్లకు కుంచించుకుపోయిందని గతంలో అధికారులు తేల్చారు. దీంతో ఆశించిన స్థాయిలో ఈ కాలువ గుండా నీరు పారలేని పరిస్థితి. ఉయ్యాల కాలువ పరిస్థితి కూడా అంతే. కనుపూరు కాలువ బ్రాంచి కెనాల్ కొత్తూరు మీదుగా నగరంలో వెళుతుంది. దీనికి రెండు వైపులా వందల అడుగుల వరకు ఇరిగేషన్ స్థలం ఉంది. కానీ పూర్తిగా ఆక్రమించి భవనాలు నిర్మించారు. ఇంకా రామిరెడ్డి కాలువ, వెంగన్న కాలువ, స్లూయిజ్ కాలువలు కూడా ఆక్రమణకు గురికావడంతోపాటు పూడికతో నిండిపోయాయి. ఇవేకాదు. నగరంలో ఉన్న అనేక డ్రైనేజీ కాలువలూ ఆక్రమణకు గురయ్యాయి. ఈ కారణాల వల్లే నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా నీరు ఎక్కడికక్కడ నిలబడిపోతోంది. ఆఖరుకు కాలువ జీప్ ట్రాక్‌లను కూడా ఆక్రమించేశారు.



వాకర్స్ రోడ్డులో తరిగిపోయిన కాలువ..



అరె.. ఇక్కడ కాలువ ఏమైంది!? మద్రాసు బస్టాండు వద్ద..

● ఆగిపోయిన కాలువల నిర్మాణాలు

నగరంలో 13 ప్రధాన కాలువలు ఉన్నాయి. ఇవన్నీ నెల్లూరు చెరువు నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందిస్తుంటాయి. అయితే కొన్నేళ్ల నుంచి నగరం క్రమేణా విస్తరిస్తుండటంతో వ్యవసాయ భూములు కూడా నివాస ప్రాంతాలుగా మారిపోతున్నాయి. దీంతో ఈ కాలువల్లో కొన్ని డ్రైనేజీ కాలువలుగా మారిపోయాయి. ఇంకొన్ని మాత్రం ఇప్పటికీ నెల్లూరు చెరువు నుంచి సాగునీరు సరఫరా చేస్తున్నాయి. ముఖ్యమైన రామిరెడ్డి కాలువ, కాకుపల్లి కాలువ, గుండ్లపాలెం కాలువ, లోలెవల్ స్లూయిజ్ కాలువ, వెంగన్న కాలువ, స్లూయిజ్ కాలువలను అభివృద్ధి చేసేందుకు 2018లో టెండర్లు పిలిచారు. సుమారు రూ.82 కోట్లతో కాలువలో బెడ్ నిర్మించడం, రెండు వైపులా లైనింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొన్ని కాలువల పనులు కూడా మొదలు పెట్టి కొంతవరకు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పనులు నిలిచిపోయాయి. దీంతో ఇప్పుడు ఆ కాలువల దుస్థితి మళ్లీ పాత కథే!. యథావిధిగా పనులు జరిగి ఉంటే ఈపాటికి నగరంలో ప్రధానమైన ఆరు కాలువల అభివృద్ధి పూర్తయి ఉండేదని నగర వాసులు అంటున్నారు.

● ఆక్రమణల తొలగింపుతోనే సాధ్యం

నీరు పారేందుకు అవకాశం లేకుండా చేస్తే ఎటువంటి విపత్తులు సంభవిస్తాయన్నది గతంలోనే నగరం అనుభవించింది. ఇప్పుడు విజయవాడ పరిస్థితి మరోసారి గుణపాఠం నేర్పిస్తోంది. అక్కడ మాదిరి వర్షాలు నెల్లూరులో మరోసారి కురిస్తే తట్టుకోవడం కష్టం. గట్టిగా ఆరు గంటలు నగరంలో వర్షం కురిస్తే నీరు నిలబడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. గడిచిన ఏడాది కాలంలో చిన్న వర్షానికి నీరు రోడ్లపై పారుతున్న దృశ్యాలు అనేకసార్లు కనిపించాయి. ఇంతటి ప్రమాద పరిస్థితులు హెచ్చరిస్తున్నప్పుడు అందరూ మేల్కోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాలువపై ఆక్రమణల తొలగింపు నగరంలో ప్రధాన సమస్యగా మారుతోంది. అధికారులు తొలగింపుకు పూనుకుంటే రాజకీయ నాయకులు అడ్డుకోవడం పరిపాటిగా మారిందన్న విమర్శలున్నాయి. ఆక్రమణలు తొలగిస్తే అందరికీ మంచిదన్న విషయాన్ని మరుస్తున్నారు.

బలహీన చెరువులు, కాలువలకు మరమ్మతులు : కలెక్టర్

నెల్లూరు (హరనాథపురం) : జిల్లాలో బలహీనంగా ఉన్న చెరువులు, కాలువలకు వెంటనే మరమ్మతు పనులు చేయించి, భారీ వర్షాలు, వరదలను ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. ఆయకట్టుకు సంబంధించి స్థానికతను నిర్ధారించేందుకు తహసీల్దారు, ఇరిగేషన్, వ్యవసాయశాఖ అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. రికార్డులను పరిశీలించి పాత ఆయకట్టును తొలగించడం, కొత్తగా వచ్చిన దానిని జతచేయటం తదితర పనులను పూర్తి చేసి పూర్తిస్థాయి నివేదికను తయారు చేయాలన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా చెరువులు, కాలువలకు ఇబ్బందులు కలిగితే వెంటనే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూముకు తెలియచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

● క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ఆర్బీఐ-90 క్విజ్ పోటీల పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ చదుతున్న విద్యార్థులంతా ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, డీఆర్వో లవన్న, పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ పోటీల పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ తదితరులు

వాన అంటేనే కావలిలో కలవరం

కావలి : పట్టణం మీదుగా వెళ్లే కాలువలు, వంకలు, వాగులు, గుంటలు ఆక్రమణకు గురి కావటంతో భారీ వర్షాలు వస్తే ప్రజలకు మునక తప్పని పరిస్థితి నెలకొంది. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని కావలి ఎమ్మెల్యే వెంకట క్రిష్ణారెడ్డి ప్రధాన కాలువల్లో పూడిక తీయించారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఆక్రమణల తొలగింపుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఐదేళ్లుగా తూర్పు వైపు ఉన్న పొలాలను లేఅవుట్లుగా మార్చి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఆ లేఅవుట్లలోకి వర్షపు నీరు వెళ్లకుండా పట్టణం, పొలాల మధ్య భారీ గోడ నిర్మించారు. దీంతో నీరు పొలాల్లోకి వెళ్లేందుకు మార్గంలేక గోడ వెంబడి ఉన్న పంట కాలువ ద్వారా తుమ్మలపెంట రోడ్డులోకి వెళుతు న్నాయి. తుమ్మలపెంట రోడ్డులోనూ పంట, వరద కాలువలు ఆక్రమణకు గురికావడంతో పాతూరు, దళిత వాడ ప్రాంతాలతోపాటు లోతట్టు ప్రాంతాల్లోకి చేరిపోతున్నాయి. ఇక అంతర్గత పెద్ద కాలువలన్నీ ఆక్రమణకు గురయ్యాయి.

- జాతీయ జెండా ఐకానిక్‌కు ఎదురుగా ఉన్న పెద్ద కాలువ పూర్తిగా ఆక్రమణకు గురికావటంతో వర్షం వస్తే నీరంతా ట్రంకు రోడ్డుపైఇ చేరిపోతోంది. అలాగే మందాటి చెరువు వరవ దిగువ ప్రాంతంలో వర్షపునీటి మార్గాలన్నీ ఆక్రమణకు గురికావటంతో ఆ నీరు కూడా ట్రంకు రోడ్డు మీదుకు చేరుతోంది.
- పట్టణానికి తూర్పు వైపు ఉన్న వెంగాయగారి పాలెం చుట్టూ లేఅవుట్లు వేసి కాలువలను ఆక్రమించడంతో చిన్నపాటి వర్షం కురిసినా వెంగాయగారి పాలెం మునకకు గురవుతోంది.
- రైల్వే ట్రాక్‌కు పడమర వైపు ఉన్న వైకుంఠపురం, ముసునూరు ఎస్సీ, ఎస్టీ కాలనీలకు వర్షపునీటి ముంపు ఉంది. ముసునూరు చంద్రబాబు నాయుడు కాలనీ, దివ్యాంగుల కాలనీ, గిరిజన కాలనీలు కొద్దిపాటి వర్షం వచ్చినా స్థానికులు అవస్థలు పడుతున్నారు.
- అటవీ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీటిని వైకుంఠపురం వైపు మళ్లించటంతో అక్కడ కాలువలు లేక నీరంతా ఇళ్లలోకి చేరిపోతోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కాలువల్లో ఆక్రమణలు తొలగించి, వరద కష్టాల నుంచి తమను గట్టెక్కించాలని ప్రజలు కోరుతున్నారు.



తుమ్మలపెంట రోడ్డులో కుంచించుకుపోయిన కాలువ

● దయచేసి వినండి ●

వరదలతో రైళ్ల రద్దు!

● సుమారు 50 వరకు... మరికొన్ని దారి మళ్లింపు.. ఇంకొన్ని ఆలస్యం

నెల్లూరు (వెంకటేశ్వరపురం), సెప్టెంబరు 2 : విజయవాడలో వరద ముంపుతో జిల్లా మీదుగా వెళ్లే అనేక రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.విజయవాడలో పోటెత్తిన వరద కారణంగా రైల్వేట్రాకు దెబ్బతిన్నది. అలాగే తెలంగాణలోనూ భారీ వర్షాల కారణంగా మహబూబాబాద్ వద్ద రైల్వేట్రాక్ దెబ్బతిన్నది. దీంతో హైదారాబాద్‌కు వెళ్లే సింహపురి, నారాయణాద్రి, హైదరాబాద్, చార్మినార్, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లతోపాటు సుమారు 50 రైళ్లను రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు. ఇంకొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. 4వ తేదీ వరకు ఇదే పరిస్థితి ఉంటుందని రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు. రైళ్ల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం నెల్లూరు రైల్వేస్టేషన్‌లో రైళ్ల కోసం నిరీక్షిస్తున్న గంటల తరబడి వేచి ఉన్నారు. ముందుగా ఆన్‌లైన్ రిజర్వేషన్ చేసుకొన్న ప్రయాణికులకు నగదు రిఫండ్ చేస్తున్నారు. అదేవిధంగా టికెట్లు తీసుకొన్న వారికీ ఆయా స్టేషన్లలో నగదు తీసుకోవాలని రైల్వేశాఖ అధికారులు సూచించారు.



నెల్లూరుస్టేషన్‌లో వేచి ఉన్న ప్రయాణికులు

విజయవాడకు 20 బృందాలు

నెల్లూరు (జడ్పీ) : విజయవాడలో దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పునరుద్ధరించేందుకు సీఎండీ సంతోష్‌రావు ఆదేశాలతో జిల్లా నుంచి 200 మంది సిబ్బందిని 20 బృందాలుగా సోమవారం పంపినట్లు ఎస్ఈ విజయన్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరంతా విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తిచేసి వస్తారని పేర్కొన్నారు.



సంబరం

ఇందుకూరుపేట : వెయ్యి కిలోల కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యేకు తినిపిస్తున్న ఎంపీ వేమిరెడ్డి

జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లావ్యాప్తంగా అట్టహాసంగా జరిగాయి. ఆ పార్టీ నేతలు, అభిమాను లు ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేసి పంచి పెట్టారు. అన్నదానం, రక్తదాన శిబి రాలు, గొడుగుల వితరణ, బైక్ ర్యాలీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఇందుకూరుపేట మండలం గంగపట్నంలో జిల్లా పవన్‌కల్యాణ్ యువత అధ్యక్షు డు గుడి హరికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి కిలోల కేకును ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించాలి

● పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశం

నెల్లూరు(క్రైం), సెప్టెంబరు 2: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ జీ కృష్ణకాంత్ ఆదేశించారు. ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 155 మంది ఫిర్యాదు దారులు వారి సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యల వినతులను స్వీకరించిన ఎస్పీ ఫిర్యాదు దారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిని చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర డిఎస్పీ డీ.శ్రీనివాసరెడ్డి, రూరల్ డీఎస్పీ ఈ శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదుదారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ కృష్ణకాంత్

మోటారు సైకిల్‌ను ఢీ కొన్న కంటైనర్ లారీ

● ప్రమాదంలో రెండు వాహనాలు దగ్ధం ● ఐదుగురికి స్వల్పగాయాలు

కావలి రూరల్, సెప్టెంబరు 2: మోటారు సైకిల్‌ను కంటైనర్ లారీ ఢీ కొన్న ప్రమాదంలో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ సంఘటన సోమవారం కావలి మండలం రుద్రకోట సమీపంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల కథనం మేరకు, కొడవలూరు మండలం పెమ్మారెడ్డిపాలెంకు చెందిన కే సాల్మాన్, ఆయన భార్య ఖజియా, కుమార్తెలు శాశ్విత, పిబే, కుమారుడు ఎర్మియాతో కలసి మోటారు సైకిల్‌పై అత్తగారి ఊరైన ప్రకాశం జిల్లా సింగరాయకొండకు బయలు దేరారు. మార్గమధ్యంలోని రుద్రకోట సమీపంలో ముందు వెళ్తున్న లారీని అధిగమించే క్రమంలో ఒంగోలు వైపునకు వెళ్తున్న కంటైనర్ లారీ (కెఏ51 ఏహెచ్ 7086) మోటారు సైకిల్‌ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో మోటారు సైకిల్‌పై ఉన్న సాల్మాన్‌తో పాటు కుటుంబ సభ్యులు రోడ్డు పక్కన పడిపోయారు. మోటారు సైకిల్ లారీ కింద ఇరుక్కుపోగా కొంతదూరం ఈడ్చుకు పోయింది. దీంతో మోటారు సైకిల్ నుంచి కంటైనర్ లారీకి మంటలు వ్యాపించాయి. ఫ్లిప్ కార్టు వస్తువులతో ఉన్న లారీ, మోటారు సైకిల్ పూర్తిగా కాలి బూడిదయ్యాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ సీఐ జీ. రాజేశ్వరరావు గాయపడిన సాల్మాన్, ఆయన కుటుంబసభ్యులను ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కంటైనర్ లారీ వద్ద మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది


వైద్యశాలలో సాల్మాన్ భార్య, పిల్లలు

కోళ్లవ్యర్థాలలో మృతశిశువు

● ఇతర కళేబరాలను గుర్తించిన అధికారులు

బుచ్చిరెడ్డిపాళెం, సెప్టెంబరు 2 : చేపల గుంటలకు సరఫరా చేసే కోళ్లవ్యర్థా లలో ఓ మృతశిశువును రెవెన్యూ అధికారులు గుర్తించారు. సోమవారం పాతమినగల్లు గ్రామ పరిసరాల్లోని చేపల గుంటల్లో బెంగళూరు నుంచి ఓ లారీలో తీసుకువచ్చిన కోళ్లవ్యర్థాలలో మృతశిశువుతో పాటు పలు కళేబరాలు దర్శనమిచ్చాయి. ఉన్నతాధికారుల సమాచారం మేరకు అధికారులు చేపల గుంతల వద్దకు వెళ్లడంతో అవి బయటపడ్డాయి. పోలీసులు అక్కడకు వెళ్లేలోగా లారీ డ్రైవర్ పరారరవగా, చేపల గుంటల నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని దామరమడుగు, కాళయకాగొల్లు, మినగల్లు, కనిగిరి రిజర్వాయర్ పరిసర ప్రాంతాలు, పలు గ్రామాలలోని చేపల గుంతల్లో సాధారణ మేతకు బదులు కోళ్ల, చేపల వ్యర్థాలను మేతగా వేస్తున్నారు. వీటినుంచి వచ్చే దుర్వాసనను సమీప గ్రామాల ప్రజలు భరించలేక అవస్థలు పడుతున్నారు.


పాత మినగల్లు వద్ద చేపల గుంతల్లో వేస్తున్న కోళ్ల వ్యర్థాలు

పొదలకూరులో ల్యాప్‌ట్యాప్‌లు, నగల చోరీ

పొదలకూరు, సెప్టెంబరు 2: ఇంట్లో ఎవరూలేని సమయంలో దుండగులు ఇంటి తాళా లు పగలగొట్టి చోరీకి పాల్పడిన సంఘటన పొదలకూరు పట్టణంలో ఆదివారం రాత్రి వెలుగులో కి వచ్చింది. బాధితుడు కాకుమాని జనార్ధనరావు, సీఐ రాంబాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జనార్ధనరావు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి చెన్నైలో ఉన్న తమ పెద్ద కుమారుడు ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఎవరూలేని విషయం గ్రహించిన దుండగులు ఇంటి బయట గ్రిల్స్ తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి రెండు ల్యాప్‌ట్యాప్‌లు, బంగారు చైన్, వెండి వస్తువులు అపహరించినట్లు వాపోయాడు. ఆదివారం రాత్రి చెన్నై నుంచి ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సీఐ రాంబాబు సంఘటన ప్రదేశానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.


దొంగతనం జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న సీఐ రాంబాబు

అల్లుడిపై అత్తింటివారు దాడి

కావలి రూరల్, సెప్టెంబరు 2: కావలి మండలం సిరిపురంలో సోమవారం అల్లుడిపై అత్తింటివారు దాడిచేశారు. బాధితుడి కథనం మేరకు, కావలి మండలం కొత్తపల్లికి చెందిన పాలకీర్తి మహేష్‌పై అత్త రమణమ్మ, మామ ఐలయ్య, బావమరిది కోదండయ్య కర్రతో దాడి చేసి గాయపరిచారు. కుటుంబ కలహాల నేపథ్యంలో మహేష్ భార్య బుడంగుంటకాలనీలోని తల్లిదండ్రుల వద్ద ఉంటున్నది. కుటుంబ వివాదాలు, ఆర్థిక లావాదేవీల విషయమై మాట్లాడుకుందామని మహేష్‌ను సిరిపురం క్రాస్ రోడ్డులోని పుట్ట మందిరం వద్దకు రమ్మని పిలిచారు. అక్కడికి వెళ్లగా కర్రలతో దాడి చేశారు. గాయాలతో బాధితుడు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	97
లేయర్ లైవ్	105
స్కిన్ చికెన్	180
స్కిన్‌లెస్	200
లేయర్	178

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.6881
వెండి కిలో ధర	రూ. 85,300
వెండి ఒక గ్రాము	రూ. 88.30

దాడులపై పోలీసులకు ఫిర్యాదు

నెల్లూరు(క్రైం), సెప్టెంబరు 2: కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఇరువురు మధ్య తలెత్తిన వివాదం ఒకరిపై ఒకరు దాడి చేసుకొన్న ఘటన నగరంలోని గాంధీనగర్ రోడ్డులో సోమవారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు.. గాంధీనగర్ రోడ్డులో రేష్మా బిర్యాని హోటల్‌కు సమీపంలో కారులో సూరి, బైక్‌పై మహేష్‌లు వెళుతున్న సమయంలో ఇరువురి వాహనాలు ఢీకొన్నాయి. ఈ క్రమంలో ఇద్దరూ రోడ్డుపై గొడవకు దిగారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవ డంతో ఇరువురికి రక్త గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వారికి సర్దిచెప్పి చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. ఇద్దరూ వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకోవడం తో పోలీసులు విచారిస్తున్నారు. సూరి వైసీపీ నాయకుడు కావడంతో సమాచారం అందుకున్న విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి వైద్యశాలకు చేరుకొని పరామర్శించారు.

రీసర్వేతో ఆటంకాలు

అపరిష్కృతంగా రిజిస్ట్రేషన్లు / ప్రైమ్ 2.0లో తలెత్తుతున్న సమస్యలు / ఇబ్బందులు పడుతున్న రైతులు / కూటమి ప్రభుత్వంలో మార్పు జరిగేనా ?

గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీసర్వే ఒకరికి మేలు జరగ్గా, నలుగురికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. వందేళ్ల తర్వాత చేపట్టిన ఈ రీసర్వే రిజిస్ట్రేషన్లకు ఆటంకంగా మారింది. రీసర్వే చేపట్టిన భూముల యజమానులకు రెవెన్యూ శాఖ నూతన విధానంగా ఎల్‌పీఎం (ల్యాండ్ పార్శిల్ మ్యాప్) నెంబరును కేటాయించి, తద్వారా కార్డు ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేపట్టింది. ఈ ప్రక్రియ ద్వారా శాశ్వత భూహక్కు కల్పిస్తామంటూ గత ప్రభుత్వం ఆర్భాటం చేసింది. ఈ ఆర్భాటం కొత్త సమస్యలకు దారి తీసింది. దీంతో క్రయ,విక్రయదారులు తాము అనుకున్న విస్తీర్ణాన్ని మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉండగా, రిజిస్ట్రేషన్ శాఖ ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ ద్వారా రైతుకున్న పూర్తి విస్తీర్ణాన్ని రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తోంది.

అల్లూరు, సెప్టెంబరు 2: సాధారణంగా గత రిజిస్ట్రేషన్ పద్ధతి (కార్డు 1.0) ప్ర కారం చూస్తే రెవెన్యూ శాఖ ఓ రైతుకు చెందిన భూమి పత్రాలు చూసి వెబ్‌ల్యాండ్‌లో ఒక ప్రత్యేక ఖాతాతో కూడిన 1బీ నమూనా, అడంగల్ పహాణీలను నమోదు చేసి రైతు పేరుతో ఆన్‌లైన్‌లో ఉంచుతారు. సదరు రైతు తాను భూమి విక్రయించాలనుకున్నా, లేదా కుటుంబ సభ్యులకు బదిలీ చేయాలనుకున్నా ఆన్‌లైన్లో ఉన్న 1బీ, అడంగల్ పహాణీలను సేకరించుకొని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో ఈసీ (ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్)ను సరిచూసుకొని రిజిస్ట్రేషన్‌కు దస్తావేజును తయారు చేయించుకుని దాఖలు చేస్తాడు. సదరు రైతుకున్న భూమిలో ఎంత భూమిని బదిలీ చేయించుకోవాలనుకున్నా అప్పటి పద్ధతి ద్వారా సదరు సర్వేనెంబరులోని పూర్తి విస్తీర్ణం, రైతు అనుభవ విస్తీర్ణంలో నుంచి అవసరమైన మేరకు విస్తీర్ణాన్ని విక్రయించడమో లేదా రిజిస్ట్రేషన్ బదిలీ చేయటమో పూర్తవుతుంది. నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌పీఎం నెంబరుతో రైతులకు ఉండబడిన భూమి మొత్తాన్ని పూర్తిగా రిజిస్ట్రేషన్ బదిలీ చేయల్సి ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

● **రెండు, మూడు నెంబర్లతో సమస్యలు**

రీసర్వే ద్వారా ప్రతీ రైతుకు ఎల్‌పీఎం నెంబరును కేటాయించి, ఆ రైతుకు చెందిన ఒక గ్రామంలోని భూముల సర్వే నెంబర్లు ఆ ఎల్‌పీఎం నెంబరుకు అనుబంధం చేస్తారని గతంలో పేర్కొన్నారు. అయితే ఒకే గ్రామంలో కాదు తనకున్న ఒకే సర్వేనెంబరుతో రెండు లేదా మూడు ఎల్‌పీఎం నెంబర్లు మంజూరు చేయడంతో రైతులు తాము అనుకున్న విస్తీర్ణం ఒక్క సర్వేనెంబరు లేదా ఒక్క ఎల్‌పీఎం నెంబరులో లేకుండా పోతోంది దీంతో సదరు రైతు కొంత భూమిని ఇతరులకు లేదా కుటుంబ సభ్యులకు బదిలీ చేయాలంటే కష్టంగా మారింది. .

● **సమస్యలతో సతమతం**

ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనుకున్న రైతులు తాము నిర్ణయించుకున్న విస్తీర్ణాన్ని రిజిస్ట్రేషన్ బదిలీ చేయించుకోవాలనుకుంటే వారికి అందజేసిన పట్టాదారు పాసుపుస్తకం, 1బీ నమూనా, అడంగల్ పహాణీల్లో మళ్లీ సబ్‌డివిజన్ చేయించుకొని రావాలని రిజిస్ట్రేషన్ అధికారులు సూచిస్తున్నారు. రైతులకు శాశ్వత భూహక్కు అంటూ భూమిపై ఎటువంటి సమస్యలు లేకుండా చేయాలని చేపట్టిన ఈ ప్రక్రియతో కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మళ్లీ సబ్ డివిజన్ చేసుకోవాలంటే రైతులు తమ భూ రికార్డును తీసుకొని మళ్లీ తహసీల్దారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.



● **ఇదే కొనసాగింపా ...?**

ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ పద్ధతిని మార్చి పాత పద్ధతి ద్వారా రిజిస్ట్రేషన్ చేపడతారని ఎదురు చూసిన ప్రజలకు దీనిపై ఇంత వరకు స్పష్టత రాలేదు. ఈ విషయమై సమగ్ర విచారణ చేపట్టి రైతులకు సులభమైన మార్గంలో రికార్డుల భద్రత, రిజిస్ట్రేషన్ ప్రక్రియను జరపాలని ప్రజలు కోరుతున్నారు.



ఎల్‌పీఎం నెంబర్లు తొలగించాలి

రీసర్వే ద్వారా మా భూములకు శాశ్వత హక్కులు ఏర్పడతాయనుకున్నాం. కానీ రిజిస్ట్రేషన్‌కు సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇచ్చిన ఎల్‌పీఎం నెంబరుతో మరిన్ని కొత్త సమస్యలు ఏర్పడి, తాము అనుకున్న విస్తీర్ణాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోలేకపోతున్నాం. కాబట్టి ఎల్‌పీఎం నెంబర్లు తొలగించాలి.

\- మంగిశెట్టి సురేష్, అల్లూరు



భూముల హెచ్చుతగ్గులతో ఇబ్బందులు

రీసర్వేతో భూములకు శాశ్వత రికార్డు ఏర్పడుతుందనుకుంటే విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు ఏర్పడుతున్నాయి. వీటితో ప్రధాన సమస్యగా ఉంది. ఒకరి భూమిలోని విస్తీర్ణం పక్కవారి ఎల్‌పీఎం నెంబరులోకి వెళ్లిపోతుంది. మళ్లీ వాటి కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చేయాలి

\- బాలకృష్ణ, పడమర గోగులపల్లి, అల్లూరు మండలం

అకారణంగా అర్జీలు తిరస్కరించొద్దు

● ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(హరనాథపురం), సెప్టెంబరు 2 : ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సరైన కారణం లేకుండా తిరస్కరించవద్దని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలు రాసుకోలేని వారి కోసం కలెక్టరేట్‌లో ఉచితంగా అర్జీలు రాసే కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సోమవారం 292 మంది అర్జీలు సమర్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లవన్న, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరించి సమస్యలు వింటున్న కలెక్టర్ ఆనంద్

● పొదుపు నిధులు స్వాహా చేసిన వీవోఏపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం మండలం రాయలసీమ కాలనీ పోలినాయుడు చెరువుకు చెందిన జనతా గ్రూపు పొదుపు సభ్యుల నిధులు దుర్వినియోగంపై విచారించి వీవోఏపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యానాదుల సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, నగర అధ్యక్షురాలు కల్లూరు వరలక్ష్మిల ఆధ్వర్యంలో పొదుపు మహిళలు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రూపులోని 11 మంది యానాదులు రూ.3.50 లక్షల రుణం తీసుకొని క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారన్నారు. అయితే వీవోఏ ఆ నిధులు ఆమె సొంత శ్రీనిధి అకౌంట్‌కు బదిలీ చేసుకున్నారని, దీనిపై విచారణ జరిపించాలని కోరారు.

● ధాన్యం ధరలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేత మిడతల రమేష్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో చెన్నై, తెలంగాణ వ్యాపారులు నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తే గిట్టు బాటు ధర వచ్చేదని, మిల్లర్లు, దళారులు ప్రస్తుతం బయటవారిని రానివ్వకుండా ధాన్యం ధరలు తగ్గేలా చేశారని ఆరోపించారు.

● నెల్లూరు నగరానికి దగ్గరలో ఉన్న ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక సరఫరా చేయించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ వీ.పెంచలయ్య, కో-కన్వీనర్ గడ్డమడుగు రమేష్‌లు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మర్రిపాడు నుంచి ఇసుక నెల్లూరుకు రవాణాఖర్చులు పెరుగుతుండడంతో భవన యజమానులు పనులు చేపట్టడం లేదని, దీంతో కార్మికులకు పనులు కరువయ్యాయన్నారు.


వీవోఏపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న యానాది సంక్షేమ సంఘం నాయకులు

● **ధాన్యానికి మద్దుతు ధర కల్పించాలి**

నెల్లూరు(వైద్యం) : జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం నాయకులు కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో 70వేల ఎకరాలకుపైగా వరి పండించారన్నారు. పుట్టి రూ.22వేల కొనుగోలు ప్రారంభించిన వ్యాపారులు ప్రస్తుతం రూ.18వేలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబరు నుంచి క్వింటా రూ.2023 నుంచి రూ.2320కు కొనుగోలు చెయ్యాలని ఉత్తర్వులు ఇచ్చినందున వ్యాపారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుని ఎక్కువ ధరకు అమ్ముకోవాలని చూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్, కోవూరు నియోజక వర్గాల పరిధిలో వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరచి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పులగండ్ల శ్రీరాములు, సహాయ కార్యదర్శులు ఓడూరు వెంకట కృష్ణయ్య, రమేష్, ఉపాధ్యక్షులు గండవరపు శ్రీనివాసులు, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా గోవింద్



నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 2 : ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా డాక్టర్ గోవింద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2023 ఆగస్టులో ప్రిన్సిపాల్‌గా ఉద్యోగోన్నతిపై వచ్చిన డాక్టర్ వసుంధరాదేవి ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో డీఎంఈ ఆదేశాలతో డాక్టర్ గోవింద్‌కు ఆమె ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోవిం ద్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ప్రత్యేక కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మస్తాన్‌బాషా, డాక్టర్ నరేంద్ర తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినంద నలు తెలిపారు.

పవన్ పుట్టినరోజు వేడుకలో అపశ్రుతి

● యువకుడి మృతి. మరొకరి పరిస్థితి విషమం

కందుకూరు : పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కందుకూరులో విషాదం నింపాయి. సోమవారం రాత్రి పట్టణంలోని ఏకలవ్యనగర్ ప్రాంతంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు తమ అభిమాన నటుడు పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోటారుసైకిళ్లతో విన్యాసాలు చేస్తుండగా, అవి అదుపుతప్పి ఢీకొట్టడంతో ఇందూరి సాయి (23) మృతిచెందగా, కందుకూరి సాయిమణికంఠ పరిస్థితి విషమంగా ఉంది. సంఘటనాస్థలంలోనే తీవ్రమైన గాయాలతో అపస్మారకస్థితికి వెళ్లిన వారి కందుకూరు ఏరియా హాస్పటల్‌కు తరలించగా సాయి అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సాయిమణికంఠను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కందుకూరులో విషాదఛాయలు అలముకున్నాయి.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

కావలి రూరల్ : అక్రమంగా గంజాయి కలిగి ఉండటంతోపాటు వాటి అమ్మకాలు సాగిస్తున్న ఇద్దరు యువకులను సోమవారం సాయంత్రం ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జాతీయ రహదా రికి సమీపంలోని మహేంద్ర లేఅవుట్‌లో గంజాయి విక్రయాలు సాగిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గంజాయి అమ్ముతున్న గాయత్రీనగర్‌కు చెందిన ఎస్‌కె. షబ్బీర్, పాతూరుకు చెందిన పాటికొట్టు రాజశేఖర్‌రెడ్డిలను సీఐ ఫిరోజ్ అరెస్ట్ చేశారు. అనంతరం తహసీల్దార్ పీ శ్రావణ్‌కుమార్ సమక్షంలో 700 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యోగిపై కేసు

కావలి రూరల్, సెప్టెంబరు 2: పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో సబార్డినేట్‌గా పనిచేస్తున్న చలంచర్ల సాయిబాబాపై సోమవారం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సాయిబాబా తన సర్వీస్ రిజిస్టర్‌లో పుట్టినతేదీని దిద్దారని, తద్వారా చట్టవిరుద్ధంగా జీత భత్యాలు పొందినట్లు ప్రాథమిక ఆధారాలు లభించటంతో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనర్హులకు పింఛన్లు ఎలా ఇస్తారు?

● ఎల్ఎన్‌పురం గ్రామస్థుల ఆందోళన

మనుబోలు, సెప్టెంబరు 2: అనర్హులకు పింఛన్లు ఎలా ఇస్తారంటూ లక్ష్మీనరసింహపురం గ్రామస్థులు మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సర్పంచు కరియావుల సునీల్ నాయుడు మాట్లాడుతూ గ్రామంలో మానికొండ వెంకటేశ్వర్లు అనే అతనికి 7-35 ఎకరాల పొలం ఉందని, ఆయనకి పింఛన్ ఇవ్వవద్దని ఆగస్టులో ఎంపీడీవోకి ఫిర్యాదు చేశానన్నారు. ఫిర్యాదుచేసిన విషయాన్ని ఆయనకు చెప్పడంతో పొలాన్ని తగ్గించి మరొకరికి బదలాయించారన్నారు. అయినప్పటికీ సెప్టెంబరు నెల పింఛను ఇచ్చారన్నారు. అడిగితే భూమి తక్కువ కావడంతో ఇచ్చామని ఎంపీడీవో చెబుతున్నారన్నారు. ఎక్కువ పొలం ఉన్నప్పుడు అతనిని ఎలా అర్హులుగా చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామంలో పదిమంది వృద్ధులు, ముగ్గురు దివ్యాంగుల పింఛన్లు టీడీపీ వారని తీసేశారన్నారు. దీనిపై కోర్టులో పోరాడి తెచ్చుకున్నామన్నారు. ప్రభుత్వం మారినా అధికారులు తీరుమార్చుకోవడం లేదన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు టీవీకే నాయుడు, కృష్ణమనాయుడు, భాస్కర్‌నాయుడు, సాయి, నరసింహప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న ఎల్ఎన్‌పురం గ్రామస్థులు

మద్యం షాపుల సిబ్బంది సమ్మెబాట

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

7 నుంచి మూతపడనున్న దుకాణాలు

నెల్లూరు (క్రైం), సెప్టెంబరు 2 : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7వ తేదీ నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమ్మెబాట పట్టనున్నారు. ప్రైవేట్ వైన్‌షాపులు ఏర్పడితే తమ ఉద్యోగాలు ఊడుతాయని, తమకు న్యాయచేయమంటూ సదరు సిబ్బంది ఇటీవల విజయవాడలో ఎక్సైజ్ మంత్రి శాఖ మంత్రిని కలిసి విన్నవించుకున్నారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే శనివారం నుంచి దుకాణాలు మూత వేసి, ఆందోళన చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీని తీసుకువచ్చేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికే సెబ్‌ను ఎక్సైజ్‌లో విలీనం చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు మొదటి వారంలో నూతన మద్యం పాలసీ ప్రకటించి గతంలోలా ప్రైవేట్ వైన్ షాపులను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 160కి పైగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉండగా, నగర ప్రాంతాల్లో ముగ్గురు నుంచి నలుగురు, పట్టణ, పల్లె ప్రాంతాల్లో ముగ్గురు, ఇద్దరు చొప్పున 500 మందికిపైగా దుకాణాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ మద్యం షాపులు రానున్నాయన్న సంకేతాలు వినిపిస్తుండడంతో సదరు సిబ్బందిలో ఆందోళన నెలకొంది. ప్రైవేటు వైన్‌షాపులను వ్యతిరేకిస్తూ 7వతేదీ నుంచి విధులకు గైర్హాజరై నిరసనకు దిగుతామని ప్రకటించారు.


ప్రభుత్వ మద్యం దుకాణంలో సిబ్బంది (ఫైల్)

ఏజెన్సీ ద్వారానే నియామకం

గత వైసీపీ ప్రభుత్వం మద్యం దుకాణాల్లో సిబ్బందిని ఓ ఏజెన్సీ ద్వారా నియమించారు. దీంతో ప్రభుత్వానికి, ఏజెన్సీకి మధ్య ఉన్న కాంట్రాక్టు ముగిస్తే సిబ్బందిని తొలగించవచ్చని ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీనిని ముందే ఊహించిన మద్యం దుకాణాల్లోని సిబ్బంది తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ పలుమార్లు గత వైసీపీ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. స్పందించకపోవడంతో యూనియన్‌గా ఏర్పడి నిరసనకు దిగాలని ప్రయత్నిస్తే ప్రభుత్వం ఎక్కడికక్కడ నిరంకుశ వైఖరితో వారిని అణగదొక్కారు.

ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తాం

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విధులు నిర్వహించే సిబ్బంది విజయవాడలో ఎక్సైజ్ మంత్రిని కలిసి ప్రైవేట్ వైన్‌షాపులు ఓపెన్ చేస్తే తమ ఉద్యోగాలు ఊడుతాయని, నిరసన చేయడం తప్ప మరో మార్గం లేదంటూ ఇచ్చిన ప్రకటనను చూశాం. ఈ క్రమంలో ఎక్సైజ్ కమిషనర్ ఇచ్చే ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నాం. అధికారులు సూచిస్తే ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తాం.

\- కే నాగమల్లేశ్వరరెడ్డి, ఎక్సైజ్ ఈఎస్

దళిత, గిరిజనుల భూములను రక్షించాలి

● దళిత సంఘర్షణ సమితి ధర్నా

నెల్లూరు(హరనాథపురం), సెప్టెంబరు 2 : దళిత, గిరిజనుల భూములను రక్షించాలని కోరుతూ దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి ఆధ్వర్యంలో నాయకులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ జిల్లాలో దళిత, గిరిజనులకు సంబంధించిన భూములను అడంగల్‌లో ఎక్కించడం, 1బిలో నమోదు చేయలేదన్నారు. 75 శాతం పాస్‌పుస్తకాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. వారసత్వ భూములను వారి పేర్ల మీద నమోదు చేయలేదన్నారు. వెంటనే ఆ భూమలుకు పాస్ బుక్‌లను మంజూరు చేయాలని కోరారు. ఈ ధర్నాలో నాయకులు జాలది శ్రీనివాసులు, ఇనమాల పోలయ్య, కొండయ్య, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దళిత సంఘర్షణ సమితి నాయకులు

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

● పలుచోట్ల కేకులు కట్ చేసి పంపిణీ ● అన్నదానం నిర్వహణ ● రక్తదాన శిబిరాల ఏర్పాటు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లాలోని ప్రతి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులు కేకులు కట్ చేసి పంచిపెట్టారు. పలుచోట్ల అన్నదానం చేశారు. మరికొన్ని చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులతోపాటు టీడీపీ, బీజేపీ నేతలు కూడా పాల్గొన్నారు. ఆ వివరాలు..



కావలిటౌన్ : రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి



కలిగిరి : రక్తదాన శిబిరంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

జలదంకి, సెప్టెంబరు 2 : ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం మండలంలో వినూత్నంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందుగా అన్నవరంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోమవారం జలదంకి, జమ్మలపాలెంలో కేక్‌కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. గట్టుపల్లిలో జనసేన సీనియర్ నా యకుడు నిమ్మలపల్లి రామ్‌చైతన్య పాల్గొని, పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ నిర్వహించారు. చినక్రాకలో ఉదయగిరి సెగ్మెంట్ ఇన్‌చార్జి కాశీరావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు తోట మురళి, జనసేన అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జలదంకి : చినక్రాకలో మొక్కలు నాటుతున్న జనసైనికులు



అల్లూరు : రక్తదానం చేస్తున్న బీద గిరిధర్

లింగసముద్రం : పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండలంలోని పెదపవని, లింగసముద్రం గ్రామాల్లో సోమవవారం జనసేన, టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. పెదపవనిలో జన సైనికులు కె దినేష్‌బాబు, ఎస్ అఖిల్, అంగిశెట్టి ప్రకాష్, జె హరీష్, షేక్ ఖాజాలు భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొర్రెపాటి సాంబయ్య, షేక్ రఫీ, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. లింగసముద్రంలోని బలిజపాలెంలో జనసేన నేత అంగులూరి నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 700 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కేఆర్ జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జనసేన నాయకులు కొట్టే వెంకటనారాయణ, కొణిదెల శ్రీనివాసులు, టీడీపీ నేత ఈ పుల్లయ్య తదితరులు మొక్కలు నాటారు. స్థానిక అంబేద్కర్‌నగర్‌లో జనసేన నాయకుల ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు జరిగిన కార్యక్రమానికి జనసేన మండల అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు గరిక మోహన్, కే చినమాలకొండయ్య, చట్ల శివ, బల్లి రవి, దాసరి రాజా, పీ శ్రావణ్, వై రమణయ్య తదితరులు కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు.

అల్లూరు : జనసేన అధినేత పవన్ కళ్యాన్ జన్మదిన వేడుకలను సోమవారం అల్లూరులో జనసేన, టీడీపీ, జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. జనసేన మండలాధ్యక్షుడు కే కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ కూడా రక్తదానం చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. పాతబస్టాండు కూడలిలో పేదలకు అన్నదానం, కేక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాసులురెడ్డి, కృష్ణచైతన్య, అరగల రమణయ్య, రుద్రయ్య, ఆట తిరుమల, కత్తుల విజయకుమార్, పేట రాఘవయ్య తదితరుల పాల్గొన్నారు.

కందుకూరు : ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో ఉదయం 500 మందికి పైగా అల్పాహారం అందించటంతోపాటు అక్కడే కేకు కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఏరియా హాస్పటల్‌లో రోగులకు పండ్లు పంపిణీచేశారు. ఉప్పుచెరువు సమీపంలో ఉన్న జీ ఫ్లస్ త్రీ గృహ సముదాయాల వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గోకరాజు మదన్, ఇతర నాయకులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.కాగా జనసేన నాయకుడు మేడా రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో చిన్నారులకు సోమవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గోకరాజు మదన్, సిగా తిరుపాలు, ఆవుల రవి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో జనసైనికుల సంబరాలు



ఉలవపాడు : మండలంలోని పలు గ్రామాల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జనసేన నాయకులు, పవన్ అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పవన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఉలవపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నియోజకవర్గ జనసేన అధ్యక్షులు దేవళ్ల భాస్కర్ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జరిగిన రక్తదానశిబిరంలో 20 మంది జనసైనికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అయ్యప్ప, మహబూబ్ బాషా, సుమన్, బాలచంద్ర, అంజనేయులు, పవన్‌కుమార్, సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఉలవపాడు : పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు

కలిగిరి : స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా ఆవరణలో సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేన నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానానికి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జాతీయ కమిటీ వ్యవసాయ కన్వీనర్ మేడం పెంచలనరసింహారెడ్డి, టీడీపీ నాయకులు బిజ్జం కృష్ణారెడ్డి, బాసిం నరసింహులునాయుడు, చీమల తాతయ్య, బీవీ రామారావు, జీ మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కావలిటౌన్ : ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో రెండు వర్గాల మధ్య పోటాపోటీగా జరిగాయి. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు బ్రిడ్జి కూడలిలో జనసేన పట్టణ అధ్యక్షుడు పబ్బా సాయి అధ్యక్షతన మరో వర్గం వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో జనసేన నేతలు వెంకటసుబ్బయ్య, అలా శ్రీనాథ్, శరణ్, టీడీపీ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగుంట అలేఖ్య, గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, పొట్లూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

● మూడు వర్గాలు మంచిది కాదు

జనసేనలో మూడు వర్గాలు మంచి సాంప్రదాయం కాదని, టీడీపీలో కూడా అభిప్రాయ బేధాలున్నాయని కానీ వర్గాలు లేవని ఎమ్మెల్యే చురకలు అంటించారు. జనసేనలో మూడు వర్గాలుగా కొనసాగితే తాను ఏవర్గానికి పని చేయాలని ప్రశ్నిస్తూ, వర్గాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తే ఇకపై తాను హాజరు కానని స్పష్టం చేశారు.



లింగసముద్రం : పెదపవనిలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ, జనసేన నేతలు

కొండాపురం : ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలో సోమవారం పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర కమిటీ సభ్యుడు బీ కాశీరావు పాల్గొన్నారు.కొండాపురంలోని టీడీపీ కార్యాలయంవద్ద జనసైనికులు భారీకేకును కట్‌చేశారు. భీమవరప్పాడులో జనసైనికులు రాయళ్ల ప్రసాద్, పోతల శ్రీకాంత్ తదితరులు 20 కేజీల కేకును కట్‌చేసి పంపిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు ఎమ్.ఓంకారం, పోలినేని రమేష్, చాగంటి క్రిష్ణ, జనసేన కన్వీనర్ ఆకుల వెంకట్, నాయకులు తిప్పినేని రమేష్, కాకుటూరు రాఘవేంద్ర, తిప్పినేని నరేష్, బొట్లపాటి వాసు తదితరులు పాల్గొన్నారు.వెల్లటూరివారిపాలెం ఎస్సీ కాలనీలో పీ శ్రీహరి, ఎం.వెంకట్రావులు అన్నదానం ఏర్పాటు చేశారు.

సీతారామపురం : ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం బస్టాండ్ సెంటర్‌లో జనసేన మండల కన్వీనర్ పాలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీడీపీ 8వ బూత్ ఇన్‌చార్జి తోట మాల్యాద్రి, తోట నరసింహులు, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురం : కేక్ తినిపించుకుంటున్న జనసైనికులు

అనంతసాగరం: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కూటమి నాయకులు భరత్, ఉదయగిరి రవి, మనోజ్‌కుమార్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, ప్రసాద్, రమణయ్యలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అలాగే రేపూరులో పవన్‌కళ్యాణ్ అభిమానులు వేడుకలు నిర్వహించి మొక్కలు నాటారు.



అనంతసాగరం : కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఉదయగిరి రూరల్ : స్థానిక జనసైనికులు రంగనాయకుల స్వామి ఆలయం నుంచి మెయిన్‌బజార్ గుండా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువత రక్తదానం చేశారు. అలాగే మండలంలోని గండిపాళెం బస్టాండ్ సెంటర్‌లో జనసేన నాయకులు షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు బయ్యన్న, రవీంద్రబాబు, సురేంద్రరెడ్డి, కిరణ్‌కుమార్, ఉమాసాయిరాం, గూడూరు వెంకటేశ్వరరావు, హరినాథ్, కృష్ణయాదవ్, మాబాషా, లక్ష్మయ్య, బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఉదయగిరి రూరల్: కేక్ కట్ చేస్తున్న జనసైనికులు

వరికుంటపాడు: జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లి బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.



వరికుంటపాడు: ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

బట్టేపాడులో శ్రీకృష్ణాష్టమి



శ్రీకృష్ణుడి ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు

ఆత్మకూరు, సెప్టెంబరు 2: త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందుజ్ఞాన వేదిక సభ్యులు బట్టేపాడులో వారం రోజులు నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారంతో ముగిశాయి. అనంతరం శ్రీకృష్ణుని ప్రతిమను వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు నర్సారెడ్డి, పెంచల నరసయ్య, వెంకటేశ్వర్లు, పెంచ లరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మర్రిపాడులో వైఎస్ వర్ధంతి



వర్ధంతిలో పాల్గొన్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు, సెప్టెంబర్ 2: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని సోమవారం బ్రాంహ్మణపల్లిలో పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంతో పాటు అన్నీ పంచాయతీల్లో నాయకులు కార్యక్రమాలను నిర్వహించారు.

డీఎస్పీ వేణుగోపాల్‌కు సన్మానం

ఆత్మకూరు, ఆగస్టు 12: స్థానిక డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్‌ను సోమవారం టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ మహిళా నేతలు మర్యాదపూర్వకంగా కలిసి స న్మానించి అభినందలనులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): మండల ఎస్‌ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆదిలక్ష్మిని సోమవారం బీజేపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు, చుండి హరిగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్వీపర్లకు జీతాలు చెల్లించాలి

అనంతసాగరం, సెప్టెంబరు 2: మండలంలోని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు రావాల్సిన జీతం బకాయిలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు సోమవారం ఎంఈవో-2 ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అన్వర్‌బాష, స్వీపర్లు పాల్గొన్నారు.

హద్దులు చూపాలని వినతి

ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 2: స్థానిక ప్రభుత్వ వైద్యశాల సమీపంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయానికి హద్దులు చూపాలని ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు సోమవారం తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. సర్వే చేయించి హద్దులు చూపాలని కోరారు.

'నా పేరుతో చందా వసూలు చేయొద్దు'

కావలి, సెప్టెంబరు 2: నా పేరు చెప్పి వినాయక చవితి చందాలు వసూలు చేస్తే ఉపేక్షించేదిలేదని, అలాంటివి ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన వద్దకు ఎవరైనా వస్తే చందాలు ఇచ్చే వాడి నే కానీ, నా పేరు చెప్పి చందాలు తీసుకోమని ప్రోత్సహించే వాడిని కాదన్నారు. కావలి ప్రజలు ప్రశాంతంగా వినాయకచవితిని జరుపుకోవాలన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

బిట్రగుంట, సెప్టెంబరు 2: ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్‌ఐ భోజ్యా అన్నారు. బోగోలు మండల కప్పరాళ్ళతిప్ప స్టేషన్లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎలాంటి అనుమతి లేకుండా విగ్రహాలను పెట్టడం, ఊరేగించడం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సంబరాలను అడ్డుపెట్టుకుని విచ్చల విడిగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు 79950 95800 నంబరుకు మీసేవ లో చలానా రుసుం చెల్లించాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం, సెప్టెంబరు 2: వీఆర్ కోట గ్రామ సమీపంలోని మన్నేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు సోమవారం తెల్లవారుజామున ఐదుగంటల సమయంలో ఎస్సై షేక్ మహమ్మద్ సుభాని, సిబ్బంది ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దురలవాట్లకు వీడితేనే అభివృద్ధి

కందుకూరు, సెప్టెంబరు 2: దురలవాట్లు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి కాలనీలో సోమవారం సాయంత్రం స్థానికులతో ఆయన సమావేశం నిర్వహించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి కలిగిఉన్నా, వినియోగిస్తున్నా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రో డ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరగాళ్ల మాయలో పడి నష్టపోకుండా పాటించా ల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

సమాజ పురోభివృద్ధికి ఎల్‌ఐసీ కృషి

ఆత్మకూరు, సెప్టెంబరు 2: దేశ ఆర్థిక అభివృద్ధికి భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్‌ఐసీ) చేయూతనిస్తూ సమాజ పురోభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ జిల్లా వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ శేషారత్నం తెలిపారు. సోమవారం ఆత్మకూరు శాఖ ఎల్‌ఐసీ కార్యాలయంలో భారతీయ జీవిత బీమా సంస్థ 68వ బీమా వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆత్మకూరు శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సీహెచ్ మెహర్‌కుమార్ మాట్లాడారు. బీమా పాలసీలను ప్రజలకు చేరువ చేయడంలో ముందంజలో ఉన్నామన్నారు. అనం తరం సీనియర్ ఎల్‌ఐసీ ఉద్యోగులు, పాలసీ దారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్‌మేనేజర్ నాయక్, ఏవో సునీత, యూనియన్ సెక్రటరీ శ్యామ్‌ప్రభాకర్, టి.రమేష్, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.

తహసీల్దారుకు సత్కారం

అల్లూరు, సెప్టెంబరు 2 : తహసీల్దారు లక్ష్మీ నారాయణను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా ఛైర్మన్ దాసరి పోలయ్య సోమవారం కలిసి సత్కరించారు. ఆయన కార్యాలయంలో కలుసుకొని శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. గిరిజన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేతో వంటేరు చర్చ

జలదంకి, సెప్టెంబరు 2: అమెరికా పర్యటన ముగించుకుని నియోజకవర్గానికి చేరుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వింజమూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకర్లతో వంటేరు భేటీ అయి, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. చెరువులు, సోమశిల జలాశయం పరిధిలోని కాలువల దుస్థితి, రైతులకు ఉన్న సాగునీటి ఇబ్బందులు, రోడ్ల మరమ్మతుల విషయమై ఇద్దరూ కూడా చర్చించుకున్నారు.

చికిత్స పొందుతూ మృతి

వలేటివారిపాలెం, సెప్టెంబరు 2: అయ్యవారిపల్లె ముచ్చు సుబ్బారావు (23) గుంటూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం వేకువజామున మృతి చెందాడు. సుబ్బారావు గత నెల 27 న వలేటివారిపాలెం నుంచి మోటారు బైకుపై అయ్యవారి పల్లెకి వెళుతుండగా, తూమలేరు వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి కిందపడ్డాడు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

డాక్టర్ సుబ్రహ్మణ్యంకు నివాళి

కావలిటౌన్, సెప్టెంబరు 2: ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దివంగత డాక్టర్ సుబ్రహ్మణ్యం వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయగిరి రోడ్డులోని ఆయన విగ్రహానికి బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు నివాళులర్పించారు. బెస్ట్ ఫ్రెండ్స్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం సన్నిహితులు, జేబీ విశ్రాంత ప్రిన్సిపాల్ పోతురాజు అధ్యక్షతన సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ శంకరన్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్రావు, మల్లికార్జున, కాంతారావు పాల్గొన్నారు.

నోషనల్ ఖాతాలను సరి చేయాలని వినతి



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 2: రైతుల పొలాలకు సంబంధించి నోషనల్ ఖాతాలను సరి చేసి వారికి బ్యాంకు రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు, పలువురు రైతులతో కలిసి సోమవారం తహసీల్దారు ఎం.సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడారు. నోషనల్ ఖాతా నెంబర్లు సరిగా లేకపోవడంతో వన్ బీ, అడంగల్ రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా ప్రభుత్వాలు ఇంతవరకు పంట పెట్టుబడి సాయం అందించకపోవడం దారుణమన్నారు. అర్హులైన కౌలు రైతులకు భూ యజమానులను ఒప్పించి కౌలు కార్డులు మంజూరు చేయాలని, వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. ఉపాధిపథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేసి రైతులను కాపాడాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, ఫరుద్దీన్‌బాషా, కోడె రమణయ్య, పందిళ్ల వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

కష్టాలు తీర్చడం చంద్రబాబుకే సాధ్యం

కొండాపురం, సెప్టెంబరు 2: రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమవుతుందని మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరావు అన్నారు. కొండాపురంలో సోమవారం టీడీపీ నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఆదివారం వస్తుందనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఒక్కరోజు ముందే పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. భారీవర్షాలకు కృష్ణా, గుంటూరు జిల్లాలో వరద పరిస్థితిపై రాత్రింబవళ్లు రోడ్లపై ఉంటూ అధికారులను, మంత్రులను, పార్టీశ్రేణులను సహాయకచర్యల్లో పాల్గొనేలా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మామిళ్లపల్లి వెంకటరమణయ్య, వల్లేటి కొండలరావు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కావలి రూరల్, సెప్టెంబరు2: స్థానిక బుడంగుంటలో సోమవారం మధ్యాహ్నం తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం మేరకు.. ఎస్సీ కాలనీకి చెందిన గుండాబత్తిన ప్రసాద్ తన భార్యకు అనారోగ్యంగా ఉండటంతో పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి చూపించుకుని ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో ఇంటి, బీరువా తలుపులు పగలగొట్టి ఆరు గ్రాముల బంగారు వస్తువులు, వెండి పట్టీలు, వెండి వస్తువులు దొంగిలించుకు పోయారని బాధితుడు ఫిర్యాదు చేశారు. సీఐ రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

కందుకూరు, సెప్టెంబరు 2: మున్సిపాలిటీ పరిధిలోని శివారుప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ప్రత్యేకచర్యలు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా చూడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బీ సురేష్‌బాబు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కేవీ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. పారిశుధ్యం అధ్వానంగా ఉండి దోమలు విజృంభిస్తున్నం దున డెంగ్యూ జ్వరాలు వ్యాప్తిచెందే ప్రమాదం ఉందన్నారు. ఖాళీ స్థలాలలో చిల్లచెట్లు ఇతర పిచ్చిచెట్లు పెరిగి విషసర్పాలకు ఆవాసాలుగా మారి రాత్రివేళల్లో స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకుడు ఆనంద్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం'లో ధ్యాన తరగతులు

కందుకూరు, సెప్టెంబరు 2: స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సోమవారం ధ్యానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. పిరమిడ్ మాస్టర్ టీఎస్ రామమూర్తి(రాము) ధ్యానం ఆవశ్యకతను వివరించారు. ప్రతిఒక్కరూ దినచర్యలో ధ్యాన్నాన్ని భాగం చేసుకుంటే ఏకాగ్రత పెరిగి ఉన్నతస్థితికి చేరుతారని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు పలు రంగాలలో ప్రవేశం కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, ప్రిన్సిపాల్ డాక్టరు సీహెచ్ రవికుమార్, రజని, ప్రసాద్, ఎస్ఎన్ మీరావలి పాల్గొన్నారు.

వైద్యశాలలో పింఛన్ అందజేత

వరికుంటపాడు, సెప్టెంబరు 2: జీ.కొండారెడ్డిపల్లికి చెందిన ఓ వృద్ధురాలు అనారోగ్యంతో నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతోంది. సోమవారం గ్రామంలో పింఛన్ల పంపిణీకి వెళ్లిన వెల్ఫేర్ అసిస్టెంట్ కె.మహేష్ విషయం తెలుసుకుని నెల్లూరులో ఆమె చికిత్స పొందుతున్న వైద్యశాలకు వెళ్లి పింఛన్ నగదు రూ.4వేలను అందజే శారు. విషయం తెలుసుకున్న అధికారులు, గ్రామస్థులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

భావితరాల నాయకుడు పవన్ కల్యాణ్ : ఎంపీ వేమిరెడ్డి



పొదలకూరు : కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకుడు అజయ్‌బాబు



బుచ్చిరెడ్డిపాళెం : అన్నదానం చేస్తున్న కమిషనర్, సీఐ తదితరులు

ఇందుకూరుపేట, సెప్టెంబరు 2: భావితరాల నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అని, ప్రజలకు సేవ చేయాలనే తపనతో ముందుకు సాగుతున్నారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగపట్నంలో సోమవారం నెల్లూరుజిల్లా పవన్‌కల్యాణ్ యువత అధ్యక్షుడు గుడి హరికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు వేమిరెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వెయ్యి కేజీల భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ దంపతులు, రూప్‌కుమార్ యాదవ్, కోడూరు కమలాకర్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులరెడ్డి, జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు

●**కోవూరు:** స్థానిక స్టౌబీడీ కాలనీలో సోమవారం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



వెంకటాచలంలో..

●**విడవలూరు:** పార్లపల్లిలో జనసేన, టీడీపీ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం రక్తదానం చేశారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లికార్జున, శివకుమార్, వేగూరు కుమార్, వెంకటరమణయ్య, ఆనిష్ పాల్గొన్నారు. రామతీర్థంలో టీడీపీ నాయకులు ఆవుల వాసు, గ్రామ సర్పంచు మర్లపాటి సుజన ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. స్థానిక సెంటర్‌లో దుకాణదారులకు చెత్తబుట్టలను అందజేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమంత్, టీడీపీ. జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

●**బుచ్చిరెడ్డిపాళెం:** పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక టీడీపీ, బీజేపీ నాయకులు, జనసైనికులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, అర్బన్ సీఐ పి శ్రీనివాసులురెడ్డి, జనసైనికులు కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాత్రి కొత్త బస్టాండ్ సెంటర్ నుంచి జాతీయ రహదారి వద్ద బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్‌చేసి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ్, ప్రసాద్, సురేష్, సుధీర్, సాయి, శేషయ్య, హరికృష్ణ, హరనాథ్, దశరథ, మహిళలు పాల్గొన్నారు.

●**వెంకటాచలం:** సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పవన్‌కల్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. జనసేన పార్టీ కార్యాలయంతోపాటు సర్వేపల్లి రోడ్డు కూడలి వద్ద భారీ కేక్‌లు కట్‌చేశారు. పేదలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మల్లికార్జున్, రవికుమార్, శివకుమార్, శ్రీహరి, చెంచయ్య, రామిరెడ్డి, రహీమ్, అశోక్, గిరీష్, సుధాకర్, సుబ్రహ్మణ్యం, దయాకర్ తదితరులున్నారు.

●**పొదలకూరు:** స్థానిక పంచాయతీ బస్టాండ్‌లో జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌బాబు భారీ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దాసినేటి అనీల్, నూనె మల్లికార్జున యాదవ్, టీడీపీ నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, బొద్దులూరి మల్లికార్జుననాయుడు, జగన్మోహన్, రాఘవేంద్ర, ప్రసాద్‌యాదవ్, ప్రసాద్, జమీర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. కాగా, టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, ఎస్‌ఐ హనీఫ్, జనసేన మండల అధ్యక్షుడు అనీల్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

●**తోటపల్లిగూడూరు:** మండలంలోని కోవెరపాలెంలో జరిగిన వేడుకలో జనసేన మండల అధ్యక్షుడు ఎస్ సందీప్‌నాయుడు, పవన్ కల్యాణ్ వీరాభిమాని ముత్యాల అమర్‌నాథ్‌బాబు పాల్గొన్నారు. అలాగే వెంకన్నపాలెం, సౌత్ ఆములూరు, తోటపల్లిగూడూరు కార్యక్రమాలు జరిగా యి. వెంకన్నపాలెంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన నేతలు రాము, ఐటీ కన్వీనర్ పసుపులేటి ప్రసాద్, రాయపు పవన్, కెవిన్ ముస్తిగుంట గోపి, కరివేటి బ్రదర్స్, చింత సుమన్, తదితరులు పాల్గన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

●**రాపూరు:** జనసేన నాయకుడు జల్లెల రాజేష్ ఆధ్వర్యంలో ఎవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. అంతకముందు స్థానిక సిద్ధలయ్య గుడి వద్ద నుంచి పాతబస్టాండ్ మీదుగా బాణాసంచా కాల్చుతూ యువకులంతా కోర బిల్డింగ్ సెంటర్‌కు చేరుకుని కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటున్నారు. కార్యక్రమంలో జనసేన వెంకటగిరి ఇన్‌చార్జి తోట కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోవూరు చేరిన పాదయాత్ర బృందం

కోవూరు, సెప్టెంబరు 2: శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం పాతకుంకాం గ్రామానికి చెందిన రైతులు తిరుమలకు చేపట్టిన పాదయాత్ర బృందం సోమవారం కోవూరుకు చేరుకుంది. స్థానిక మైథిలీ కూడలిలో పాదయాత్ర గ్రూపు సభ్యులు, సుభాస్ సేవాసంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వారికి ఆహ్వానం పలికారు. పాదయాత్ర బృంద నాయకుడు శటిగం వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని కోరుతూ పాదయాత్ర చేపట్టామన్నారు.

కామాక్షితాయి సేవలో నేవీ కమాండెంట్ దంపతులు

బుచ్చిరెడ్డిపాళెం, సెప్టెంబరు 2: జొన్నవాడ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారిని సోమవారం ఇండియన్ నేవీ కమాండెంట్ అధికారి గణేష్‌బాలాజీ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ఈఓ, అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట స్థానిక సర్పంచు కే పెంచలయ్య తదితరులున్నారు.

యోగా సాధకుడికి అభినందనలు

కోవూరు, సెప్టెంబరు 2: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన పట్టణానికి చెందిన జొన్నాదల రవిని బీజేపీ నాయకులు ఐనకోట రఘురామయ్య, పులి గోపాలకృష్ణ, జెట్టి వేణురెడ్డి, బేతిరెడ్డి నగేష్ సోమవారం అభినందించారు. ఓ ప్రయివేటు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు శాలువా సన్మానించారు. యోగా గురువులు బాడగల సురేష్, పడవల చంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ మాఫియాపై చర్యలు చేపట్టాలి

సైదాపురం, సెప్టెంబరు 2: మండలంలో అక్రమంగా మైనింగ్ మాఫియా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం వారు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య మాట్లాడారు. చట్టబద్ధంగా ఉన్న మైకా మైన్స్ యార్డులకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలన్నారు. మైనింగ్ కార్యకలాపాలు నిలిచిపోతే కార్మికులు జీవనోపాధి కోల్పోతారని వాపోయారు. ఈ నెల 10వ తేదీలోపు కార్మికులకు పనులు కల్పించకపోతే ఆందోళన చేపడతామన్నారు. అనంతరం సమస్యలపై తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, అంకయ్య, చెంగళ్ రావు, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

వెంకటాచలం : స్థానిక విక్రమ సింహపురి యూనివర్సిటీలో సోమవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. వీసీ సారంగం విజయభాస్కరరావు మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ జీ అరుణకుమార్, వర్సిటీ రిజిస్ట్రార్ కే సునీత, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ, ఎస్‌బీఐ వర్సిటీ బ్రాంచ్ మేనేజర్ వీ కవిత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్‌శంకర్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న వర్సిటీ వీసీ, తదితరులు

గణేష్ మండపాలకు అనుమతులు సులభతరం

పొదలకూరు, సెప్టెంబరు 2: గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానం అందుబాటులోకి తీసుకొచ్చి సులభతరం చేసిందని పొదలకూరు సీఐ రాంబాబు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్‌ఐ షేక్ హనీఫ్‌తో కలిసి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అగ్నిమాపక, పంచాయతీ, విద్యుత్ పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీనిలో భాగంగా 79950 95800 నెంబరుకు హాయ్ అని సందేశం పంపిస్తే నిరభ్యంతర పత్రం కోసం అనుసరించాలిన ప్రక్రియ వాట్సప్ ద్వారా ఫోన్‌కు వస్తుందని చెప్పారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

మనుబోలు: గణేష్ మండపాలకు అనుమతుల కోసం నిర్వాహకులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఐ ఎంఎస్ రాకేష్ తెలిపారు. సోమవారం ఆయన పీఎస్‌లో మాట్లాడుతూ ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా అన్ని శాఖల అనుమతులు పొందేలా ఏర్పాటుచేసిందన్నారు.

కొడవలూరు: వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని సీఐ సురేంద్రకుమార్ తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోండి

ఇందుకూరుపేట, సెప్టెంబరు 2: ప్రభుత్వం తక్షణమే ఇసుక పాలసీని అమలు చేసి వివిధ రంగాల కార్మికులను ఆదుకోవాలని, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవ తీసుకుని ఇసుక పాలసీ త్వరగా వచ్చే విధంగా ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరపాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కైలాసం శ్రీనివాసులురెడ్డి కోరారు. ఈమేరకు సోమవారం ఇసుక కొరతపై స్థానిక తహసీల్దారుకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, సీహెచ్ గాంధీ, గుమ్మడి పరంధామయ్య, ఎం వెంకటరమణయ్య, అతిపాటి శరత్, వాకాటి ప్రసాద్, ఎస్‌కె ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందిపై ఎమ్పీడీవో అసహనం

సైదాపురం : విధులు సక్రమంగా నిర్వహించని ఉపాధి హామీ పథకం సిబ్బంది తీరుపై ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వారితో సమావేశమై మాట్లాడారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సమయపాలన పాటించడం లేదని మండిపడ్డారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీవో చంద్రయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాపూరు సీహెచ్‌సీలో రక్తదాన శిబిరం

రాపూరు, సెప్టెంబరు 2: స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యువత స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు నజ్మా మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులు, ప్రమాదాలకు గరి అయిన రోగుల కోసం రక్తం కావాలంటే గూడూరు పంపాల్సి వస్తుందని, దాని అధిగమించేందుకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

బుచ్చిరెడ్డిపాళెం, సెప్టెంబరు 2: నగర పంచాయతీలో సోమవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎక్కడో చెత్తను ఇక్కడ పోస్తున్నారు

● గిరిజనుల ఆందోళన

మనుబోలు, సెప్టెంబరు 2: వేరే గ్రామంలో చెత్తను తీసుకువచ్చి తమ కాలనీ పక్కన పోస్తున్నారంటూ పిడూరు పంచాయతీ సీతారామపురం గిరిజనులు సోమవారం ఆందోళన చేశారు. మనుబోలు నుంచి ట్రాక్టర్లలో చెత్తాచెదారం తీసుకువచ్చి కాలనీ పక్కన, రోడ్డుపై పోస్తుండడంతో గిరిజనకాలనీ వాసులు అడ్డుకున్నారు. ఈ చెత్తా చెదారంతో దోమలు ఎక్కువై, దుర్గంధం వెదజల్లుతోందన్నారు. దీనిపై కార్యదర్శి కృష్ణవేణికి ఫిర్యాదుచేయడంతో ఆమె అక్కడికి చేరుకుని చెత్తవేయడానికి వీలులేదంటూ వారించింది.



చెత్త పోస్తున్నారంటూ ఆందోళన చేస్తున్న గిరిజనులు

నెల్లూరు సిటీ, రూరల్ కోవూరు, సర్వేపల్లి

అట్టహాసంగా పవన్ పుట్టినరోజు

● అవయవదానం, వైద్య శిబిరం ఏర్పాటు

● చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

నెల్లూరు,(స్టోన్‌హౌస్‌పేట), సెప్టెంబరు 2: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు సోమవారం నగరంలో అట్టహాసంగా నిర్వహించారు. గోమతి నగర్‌లో ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవయవదానం, మెగా వైద్యశిబిరాలను ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జనసేన జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు సేవా కార్యక్రమాలతో వేడుకగా నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ వెంకటకృష్ణ సహకారంతో మెగా వైద్యశిబిరం, శ్యామ్ ఆధ్వర్యంలో అవయవదానం చేసే కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ జనసేన పార్టీకి రూ.లక్ష చెక్కు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత గునుకుల కిషోర్, సుందరరామిరెడ్డి, లాయర్ శ్రీరామ్, జమీర్, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అవయవదానం, వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, వేములపాటి అజయ్‌కుమార్ తదితరులు

● జనసేన నగర పార్టీ ఆధ్వర్యంలో నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఏసీ నగర్‌లోని కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు దుస్తులు, ఆత్మకూరు బస్టాండు సమీపంలో చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఎఫ్‌సీఐ కాలనీలో మొక్కలు నాటారు.



చిరు వ్యాపారులకు గొడుగులు అందజేస్తున్న సుజయ్‌బాబు

● నగరంలోని మూడో డివిజన్ జనసేన ఇంచార్జి బత్తల శ్రీకాంత్ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కే రమణయ్య, 5వ డివిజన్ నేతలు లెక్కల వెంకటరెడ్డి, పుత్తూరు శైలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

● 25వ డివిజన్‌లో జనసేన నాయకులు అజీజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు.

● 30వ డివిజన్ శ్రామిక్‌నగర్‌లో నాయకులు శ్రీను, వీర మహిళ ఇందిర ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఆహార శిబిరం నిర్వహించారు. గునుకుల కిషోర్ పాల్గొని అన్నదానం చేశారు.

థియేటర్‌లో అభిమానుల సందడి

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ఎస్-2 థియేటర్‌లో గబ్బర్‌సింగ్ సినిమా రీ రిలీజ్‌తో అభిమానులు, జనసేన నేతలు సందడి చేశారు. థియేటర్‌లో భారీ కేక్ కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కేన్సర్ పరీక్షలు

● లోక్‌సభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(హరనాథపురం), సెప్టెంబరు 2 : వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గంలోని మహిళలకు ఉచిత కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. నగరంలోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిల ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలకు కేన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేమిరెడ్డి మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ఇటీవల తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌కు ఇచ్చిన కేన్సర్ స్క్రీనింగ్ మొబైల్ యూనిట్ ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ చాలా మంది కేన్సర్ బాధిత మహిళల దయనీయ స్థితిని చూశానన్నారు. దీంతో నియోజకవర్గమంతా మహిళలకు ఉచితంగా కేన్సర్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి స్విమ్స్‌కు చెందిన డాక్టర్ లలిత్, డాక్టర్ చంద్రభాను, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు

పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టండి : ధర్మవరం

నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 2 : నగరంలోని 47వ డివిజన్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, తక్షణం చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన వినతి పత్రం అందజేశారు. డివిజన్‌లోని కుక్కలగుంట, రాజేంద్రనగర్, రాగిచెట్టు సెంటర్ వద్ద డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. దీంతో దోమల వ్యాపిస్తున్నాయని చెప్పారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులకు స్థానికులు గురికాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట టీడీపీ నేతలు డాక్టర్ గణేష్‌కుమార్, మునిశేఖర్, సిద్ధకళాచారి, రెహమాన్, కోటపాటి రాజు, మునికుమార్, అర్కాట్ శ్రీనివాసులు, చిలకపాటి మధు తదితరులు ఉన్నారు. కాగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి కమిషనర్ వినతులు స్వీకరించారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సుబ్బారావు

బాధితులకు న్యాయం చేయండి

నెల్లూరు(హరనాథపురం), సెప్టెంబరు 2 : సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఉన్నవారిని తొలగించి కొత్తవారికి ప్రతి పోస్టుకు ఒక రేటు నిర్ధారించి విక్రయాలు సాగిస్తున్నాడని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితులతో కలిసి కలెక్టర్ ఆనంద్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అన్యాయంగా తొలగించిన వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. రూ.3వేల జీతంతో పనిచేస్తున్న వీవోఏల కడుపు కొట్టడం అన్యాయమన్నారు. విధి విధానాలకు విరుద్ధంగా అన్యాయంగా తొలగిస్తున్నారని ఆరోపించారు.

వేమన పద్యాల్లో విద్యార్థిని ప్రతిభ

నెల్లూరు(విద్య), సెప్టెంబరు 2 : నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన వేమన పద్యానికి పట్టాభిషేకం కార్యక్రమంలో డాక్టర్ కిషోర్స్ రత్నం ఐఐటీ-మెడికల్ ఒలంపియాడ్ 8వ తరగతి విద్యార్థిని వై పల్లవి మేఘన శతకపద్యాలను ఉచ్చారణ దోషం లేకుండా ఆలపించి జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్, జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడులు ఆ విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ మేనేజర్ అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ మణిమాల, సిబ్బంది పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), సెప్టెంబరు 2: తెలుగు గంగ ఎస్ఎస్ కెనాల్‌లో భూములు కోల్పోయిన పొలుగోడు రైతులకు పరిహారం చెల్లించాలని తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ ఓబులేసుకు సోమవారం ఆయన కార్యాలయంలో బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కండలేరు జలాశయం నుంచి నీటిని తీసుకువెళ్లే ప్రధాన కాలువ సోమశిల స్వర్ణముఖి కాలువలో దక్కిలి మండలంలోని పొలుగోడులో చిన్న, సన్న కారు రైతులు 60 మంది భూసేకరణలో భూములు కోల్పోయారన్నారు. 30 ఏళ్లగా రైతులకు పరిహారం అందలేదన్నారు. ప్రస్తుత భూముల విలువ ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పాల్గొన్నారు.

కమనీయం రుక్మిణీ కల్యాణం

నెల్లూరు(సాంస్కృతికం), సెప్టెంబరు 2: నగరంలోని మూలాపేట వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి అవతార ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి రుక్మిణీ కల్యాణం కనుల పండువగా జరిగింది. ఉదయం అభిషేకాలు, పూలంగిసేవ, విశేష పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం జరిగింది. ఉభయకర్తలుగా ఏ.రవికుమార్, ప్రియానందన్ వ్యవహరించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, సహాయ కమిషనర్ దాసరి చంద్ర శేఖర్‌రావు పర్యవేక్షించారు.



కల్యాణ వేదికపై రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి

● మురళీకృష్ణుడికి గజేంద్ర మోక్షం అలంకరణ

నగరంలోని రాజేంద్రనగర్ మురళీకృష్ణ మందిరంలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా సోమవారం స్వామివారికి గజేంద్ర మోక్షం అలంకారం జరిగింది. ఉదయం, సాయంత్రం చతుస్థానార్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉభయకర్తలుగా కాకరపర్తి జగన్మోహన్‌రావు దంపతులు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్తలు పర్యవేక్షించారు.

డీకేడబ్ల్యూ కళాశాలలో రేపు అంతర్జాతీయ సదస్సు

నెల్లూరు(విద్య), సెప్టెంబరు 2 : నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 4వ తేదీన మల్టీ డిసిప్లినరీ విభాగంలో కామర్స్, బయోటెక్నాలజీ, హోంసైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు న్యూయార్క్ నుంచి లాంగ్ బీచ్ కెమిస్ట్‌కు చెందిన భానుప్రసాద్ గాదె, అవంతి లైఫ్ కేర్ లిమిటెక్‌కు చెందిన డాక్టర్ బీఎస్ హితీష్ కుమార్‌అవంతి, వీఎస్ యూనివర్శిటీ కామర్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ సీహెచ్.శ్రీనివాసరావు, బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మేరీ సందీప హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహక కార్యదర్శిగా డాక్టర్ పీఎంవీ.ప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కన్వీనర్‌గా డాక్టర్ ఆర్.విజయభాస్కర్, కోకన్వీనర్లుగా డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కళాప్రియ వ్యవహరిస్తారని తెలిపారు.

ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపిక

నగరంలోని డీకే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ నేవెల్ యూనిట్‌లో క్యాడెట్స్‌ను ఎంపిక చేశారు. 10 ఆంధ్ర నావల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొడంగవే ఆధ్వర్యంలో విద్యార్థినులకు గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ, ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చూపిన 20 మందిని ఎంపిక చేశారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గిరి, నావెల్ యూనిట్ కేర్ టేకర్ డాక్టర్ వై దివ్య, 10ఏ యూనిట్ సూపరింటెండెంట్ ముకుందసాగర్, స్టాఫ్ ఆఫీసర్ వెంకటేష్ రాథోడ్, చీఫ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ శర్మ, అధ్యాపకులు పీఎంవీ ప్రసాద్, కేవీ సత్యనారాయణ, సురేంద్ర, నారాయణరెడ్డి, శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి

నెల్లూరు(హరనాథపురం), సెప్టెంబరు 2 : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ వర్గీకరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పందిటి సుబ్బయ్యకు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లను ఆపేసి, వర్గీకరణ అమలు చేసిన తరువాత నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడుముల సుబ్బారావు, పీ.జనార్దనరావు, వర్గీకరణ పరిరక్షణ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శేఖర్, కొమ్మల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి కొండ్లపూడి సర్పంచు

నెల్లూరు(వ్యవసాయం), సెప్టెంబరు 2 : వైసీపీకి చెందిన నెల్లూరు రూరల్ మండలం కొండ్లపూడి సర్పంచు సుజాతమ్మ, దేవరపాళెం ఎంపీటీసీ విజయభాస్కర్‌తోపాటు వారి అనుచరులు సోమవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పొట్టేపాళెం నేత ఇందుపూరు అచ్చుతశంకర్‌రెడ్డి, దేవరపాళెం ఉపసర్పంచి వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, కొండ్లపూడి గ్రామ నేతలు విజయ్, చినబ్బాయి, సుధాకర్, నరసయ్య, జనార్దన్, శీనయ్య, సుబ్రహ్మణ్యం, వేణు, వంశి, వెంకటేష్, రాము, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

నెల్లూరు(సాంస్కృతికం), సెప్టెంబరు 2 : అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్న కూటమి ప్రభుత్వ సేవా కార్యక్రమానికి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి, గుర్రం జాషువా గ్రంథాలయం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కే ఖాసీం తన పింఛను నుంచి ప్రతి నెల రూ.5వేలు విరాళం ఇస్తానని ప్రకటించిన విషయం విదితమే. ఈ మేరకు ఆగస్టు నెలకు సంబంధించి రూ.5వేలు విరాళాన్ని రాష్ట్ర గవర్నర్‌కు అందజేశారు. సెప్టెంబరు నెలకు రూ.5వేల (చెక్కును) ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం నగర కమిషనర్ సూర్యతేజకు అందజేశారు. కార్యక్రమంలో జాషువా గ్రంథాలయం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమ్మల కృష్ణయ్య, సీపీవో దేవీకుమారి, అదనపు కమిషనర్ శర్మద పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెల్లూరు(జడ్పీ), సెప్టెంబరు 2 : గణేష్ ఉత్సవాల సందర్భంగా ఊరేగింపు సమయంలో లైన్లు తగిలేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో లైన్లు వేరు చేసేందుకు రాజేంద్ర నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. వాకర్స్‌రోడ్, గుప్తాపార్కు, ములుముడి, కోటమిట్ట, మన్సూర్‌నగర్, గుప్తా ఎస్టేట్ ఫీడర్లలో సరఫరా ఉండదని తెలిపారు.

కొయ్యబొమ్మల కాణాచి మాధవమాల

90 ఏళ్లుగా జీవనాధారం చేసుకున్న కళాకారులు

జీఐ గుర్తింపునకు నేడు గ్రామానికి రానున్న అధ్యయన బృందం



పల్లెల్లో కోడికూతతో నిద్ర లేవడం సర్వసాధారణం. తిరుపతి- శ్రీకాళహస్తి ప్రధాన రోడ్డుకు సమీపంలోని మాధవమాలలో మాత్రం ఉలి చప్పుళ్లతో గ్రామస్తులు నిద్ర లేస్తారు. ఈ గ్రామంలో ఇంటింటా కళాకారులు దర్శనమిస్తారు. కొయ్యబొమ్మలపై ఈ గ్రామస్తులు చెక్కే అద్భుత కళాఖండాలు ఎవరినైనా ఆకట్టుకుంటాయి. గ్రామాన్ని కొంతకాలం కింద బెల్జియం దేశస్తులు సందర్శించడంతో మాధవమాల అంతర్జాతీయంగా ఖ్యాతి గడించింది.

- ఏర్పేడు

ఏర్పేడు మండలం మాధవమాలలో 90 ఏళ్లుగా కొయ్యబొమ్మలను తయారు చేయడమే వృత్తిగా చేసుకుని జీవిస్తున్నారు ఇక్కడి కళాకారులు. గతంలో కృష్ణయ్య ఆచారి, చిన్నయ్యఆచారి, దొరస్వామి ఆచారి, మునెయ్య ఆచారి తదితరులు గ్రామంలోని రైతులకు కొయ్యనాగళ్లు, గడ్డమానులు, పారలు, తొళికలకు కత్తులు తయారు చేసి ఇచ్చేవారు. అలాగే గ్రామపరిసరాల్లో దొరికే కొయ్యతో చిన్నచిన్న బొమ్మలు తయారు చేసేవారు. వీరి బాటలోనే వారి వారసులు ఇదే వృత్తిని ఎంచుకున్నారు. దానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఆలయాలపై ఉన్న దేవతా మూర్తులు, ధ్వజస్తంభాలు, వినాయకుడు, శ్రీవేంకటేశ్వరస్వామి, అష్టలక్ష్మి, ధనలక్ష్మి, బుద్ధుడు, ఆంజనేయులు, మహావిష్ణువు, శ్రీకృష్ణుడు, పూర్ణకుంభం వంటి కొయ్యబొమ్మలకు మరింత వన్నె తెస్తున్నారు.

2013లో సంక్షేమ సంఘం

మాధవమాలలో బాలాజీ వుడ్ కార్వింగ్ సొసైటీ పేరిట 2013లో కళాకారులు ఓ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా లోకనాథం ఆచారి, కార్యదర్శిగా రాజాచారి, చీఫ్ ప్రమోటర్‌గా కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు. ఈ గ్రామంతో పాటు గోపాలపురం, పాతవీరాపురం, గుండ్రాళ్లమిట్ట, ఇసుకతాగేలి, అంజిమేడు, కృష్ణంపల్లి గ్రామాలు రేణిగుంట, తొట్టంబేడు, శ్రీకాళహస్తి, బుచ్చినాయుడుకండ్రిగ మండలాలకు చెందిన 360మందికిపైగా కళాకారులకు కూడా ఈ సంస్థలో సభ్యత్వం ఇచ్చారు. డీఆర్‌డీఏ, నాబార్డు సహకారంతో కళాకారులను గ్రూపులుగా విభజించారు. మాధవమాలలో ఓ పెద్ద భవనాన్ని నిర్మించి అక్కడే కార్మికులకు పని కల్పించారు.

దేశ, విదేశాల్లో ఖ్యాతి : ఆలయాల ధ్వజస్తంభాలు, రథాలు, ప్రధాన ద్వారాలతోపాటు అడుగు నుంచి 15 అడుగుల వరకు దేవతామూర్తుల బొమ్మలను తయారు చేస్తారు. ఈ బొమ్మలను తమ సంస్థ ద్వారా జైపూర్, ముంబై, కోల్‌కతా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో జరిగే ఎగ్జిబిషన్లకు పంపుతారు. అక్కడ నుంచి చైనా, జపాన్, లండన్, అమెరికా వంటి దేశాలకు ఎగుమతి చేస్తారు. దీంతో దేశ, విదేశాల్లో ఈ సంస్థ ఖ్యాతిని గడించడంతో గత ప్రభుత్వంలో 2021 సెప్టెంబరుకు శ్రీబాలాజీ వుడ్ కార్వింగ్ సొసైటీకి అప్పటి ప్రభుత్వం వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది.



వినాయకుడి బొమ్మ



వెంకటేశ్వరస్వామి బొమ్మలు



బొమ్మలు చెక్కుతున్న కళాకారులు

'చెక్క'ని కళాకృతులకు చక్కని గుర్తింపు



మాధవమాలతో పెనవేసుకున్న కళానైపుణ్యానికి భౌగోళిక గుర్తింపు (జియోలాజికల్ ఐడెంటిటీ- జీఐ) నిచ్చేందుకు మంగళవారం తొలి అడుగులు పడుతున్నాయి. జీఐగా బ్రాండింగ్ పొందడానికి అవసరమైన సమాచారాన్ని సేకరించేందుకు నిపుణులు రానున్నారు. రిసెల్యూట్ సంస్థకు చెందిన శుభాజిత్ సాహో, శ్రీవత్స మంగరాటిలు నిశిత అధ్యయనానికి వస్తున్నారు. జీఐ గుర్తింపు దరఖాస్తుకు వీరు సేకరించి.. సమర్పించే సమాచారం కీలక భూమిక కానుండటం విశేషం. దీంతో వీరి పరిశీలనకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది.

పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో అపశ్రుతి

ఫ్లెక్సీ కడుతుండగా విద్యుదాఘాతం

ఓ అభిమాని మృతి, మరొకరికి గాయాలు

మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు, బాధితుడికి రూ.50వేల సాయం ప్రకటించిన జనసేనాని



గోపి (ఫైల్ ఫొటో)



మధు

రామచంద్రాపురం/తిరుపతి (వైద్యం), సెప్టెంబరు 2: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. రామచంద్రాపురం మండలం అనుపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం జనసేనాని జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయన అభిమానులు గోపి (32), మధు (35) పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. గోపి అక్కడికక్కడే మృతి చెందగా, మధు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఐదుగురు అభిమానులు ఫ్లెక్సీ కడుతుండగా.. గోపి, మధు విద్యుదాఘాతానికి గురయ్యారు. వీరిద్దరూ పవన్ కల్యాణ్ వీరాభిమానులు. విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు ఆస్పత్రి వద్దకు ఆస్పత్రికి భారీగా తరలివెళ్లారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆస్పత్రిలో బాధిత కుటుంబీకులను జనసేన నాయకులు కిరణ్ రాయల్, పసుపులేటి హరిప్రసాద్, రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి, తదితరులు పరామర్శించారు. మృతిచెందిన గోపి కుటుంబానికి రూ. 5 లక్షలు, గాయపడిన మధుకు రూ.50వేల ఆర్థిక సాయాన్ని పవన్ కళ్యాణ్ ప్రకటించినట్లు వారు తెలిపారు.

ఎమ్మెల్యేల పరామర్శ : రుయాస్పత్రిలో బాధిత కుటుంబాలను తిరుపతి, చంద్రగిరి ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి చెరో రూ.లక్ష సాయాన్ని ప్రకటించారు. గోపి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం వచ్చేందుకు కృషి చేస్తామని పులివర్తి నాని హామీ ఇచ్చారు. అలాగే గాయపడ్డ మధుకు మెరుగైన వైద్యం కోసం అమర ఆస్పత్రికి తరలించి, పూర్తి ఖర్చులు తానే భరిస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కూడా బాధితులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడ్డ వ్యక్తికి రూ.50వేల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు.

తాగొచ్చి భర్త పెట్టే వేధింపులు తట్టుకోలేక..

తల్లిదండ్రులతో కలిసి కొట్టి చంపేసిన భార్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు2: రోజూ మద్యం తాగి రావడం.. తనతోపాటు బిడ్డలను వేధించడం.. ఏళ్ల తరబడి కొనసాగుతుండటంతో తట్టుకోలేక పోయిందో భార్య. చివరకు తల్లిదండ్రులతో కలిసి భర్తను కొట్టి చంపేసింది. ఈ ఘటన తిరుపతిలో జరిగింది. ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేసే మదనపల్లెకి చెందిన సుబ్రహ్మణ్యంకు అరగొండకు చెందిన సుజాతతో 13ఏళ్ల కిందట వివాహమైంది.వీరికి ఇద్దరు పిల్లలు. కుమారుడు రోహిత్.. 5వ తరగతి, కుమార్తె రోహి ణి.. 4వతరగతి చదువుతున్నారు.వీరి కుటుంబం ప్రస్తుతం తిరుపతి కొర్లగుంట మారుతీనగర్‌లో నివసిస్తోంది. కొన్నేళ్లుగా సుబ్రహ్మణ్యం రోజూ సంపాదించిన డబ్బుతో మద్యం తాగడం, జులాయిగా తిరుగుతూ.. భార్య బిడ్డలను వేధించేవాడు. ఈ వేధింపులు తట్టుకోలేక విషయాన్ని తన తల్లిదండ్రులైన జయమ్మ, నాగరాజుకుచెప్పి సుజాత వాపోయింది.ఆపై తల్లిదండ్రులను ఇంటికి పిలిపించింది.ఈ క్రమంలో ఆదివారం రాత్రి కూడా భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. సుజాత తల్లిదండ్రులు మందలించినా సుబ్రహ్మణ్యం వినలేదు. దాంతో తల్లిదండ్రులతో కలిసి సుజాత తన భర్తను పెద్ద కర్రతో కాళ్లు, చేతులు, తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.జరిగిన విషయాన్ని స్థానికులు డయల్ 100కు ఫోన్‌చేసి తెలిపారు. బ్లూకోల్ట్స్ పోలీసుల సమాచారంతో ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటనారాయణ ఆధ్వర్యంలో సీఐ మహేశ్వర్ రెడ్డి, ఎస్‌ఐలు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు కారణమైన సుజాత, జయమ్మ, నాగరాజును సోమవారం అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాస్పత్రికి తరలించారు.

చవితి మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానం

అనుమతి కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి: ఎస్పీ

తిరుపతి (నేరవిభాగం), సెప్టెంబరు 2: వినాయక చవితి మండపాలు లేదా పందిళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమల్లోకి తెచ్చిందని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. గతంలో అగ్నిమాపక, పురపాలక, విద్యుత్, పోలీసు శాఖల నుంచి ఎన్‌వోసీలు తీసుకోవాల్సి ఉండేదన్నారు. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగాల్సి వచ్చేదని చెప్పారు. నూతన విధానంలో https://ganeshutsav.net వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చిన ఎన్వోసీని ప్రింట్ తీసి మండపం లేదా పందిళ్ల వద్ద ఉంచాలన్నారు. అలాగే 79950 95800 ఫోన్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే.. ఎన్వోసీ కోసం అనుసరించాల్సిన మొత్తం ప్రక్రియ తెలుస్తుందన్నారు. వినాయక ఉత్సవ నిర్వాహకులు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజీవ్‌నగర్ అక్రమాలపై సర్వే ప్రారంభం



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్‌నగర్‌లో కబ్జాదారుల అక్రమాలపై సోమవారం సమగ్ర సర్వే ప్రారంభమైంది. పేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాలను వైసీపీ నేతలు కొందరు కబ్జాలకు పాల్పడటంపై ఆరోపణలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. నిరుపేద లబ్ధిదారులకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో సోమవారం రెవెన్యూ అధికారులు 54 బృందాలతో సర్వే ప్రారంభించారు. ముందుగానే బృందాలను నియమించి వారికి నిర్దిష్ట ఇళ్ల స్థలాల సంఖ్యను విచారణ కోసం కేటాయించారు. సర్వే బృందాలు ప్రతి ఇంటికీ వెళ్లి రికార్డులను తనిఖీ చేశారు. పట్టాలు తమపేరుతో ఉండికూడా స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులు సర్వే బృందాలకు ఫిర్యాదులు అందజేశారు. మొత్తంగా సోమవారం సుమారు 500 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. మరో పదిరోజులపాటు ఈ బృందాలు రాజీవ్‌నగర్‌లో తిష్టవేసి, క్షుణ్ణంగా జల్లెడ పట్టనున్నారు. సమగ్ర సర్వేతో అక్రమాల గుట్టును రట్టుచేస్తామని శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణ తెలిపారు.

టేకాఫ్ సమయంలో ఆగిన విమానం

డోర్ వద్ద స్విచ్‌ని ఓ ప్రయాణికుడు తాకడమే కారణం

తిరుపతి విమానాశ్రయంలో ఘటన

ఏర్పేడు, సెప్టెంబరు 2: తిరుపతి విమానాశ్రయం నుంచి సోమవారం ఉదయం బయల్దేరిన ఓ విమానం టేకాఫ్ సమయంలో అందులోని ప్రయాణికుడి వల్ల ఆగిపోయింది. డోర్ వద్ద స్విచ్‌ను ఆ ప్రయాణికుడు తాకడంతో అది తెరుచుకుని విమానం టేకాఫ్ కాకుండా ఆగిపోయింది. దాంతో ఆ విమానంలోని ప్రయాణికులను విమానాశ్రయ అధికారులు మరో విమానంలో ఎక్కించి పంపారు. స్విచ్‌ని తాకిన ప్రయాణికుడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి విమానాశ్రయ అధికారులు సిద్ధమయ్యారు. ఆ ప్రయాణికుడిని ఏర్పేడు పోలీసులకు అప్పగించారు. అయితే దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

శ్రీవారి గరుడ వాహనసేవకు

ఘాట్లలో ద్విచక్రవాహనాల నిషేధం

తిరుమల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో స్వామికి ప్రియమైన గరుడ వాహనసేవ రోజున భారీగా వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తిరుమల రెండు ఘాట్లలోనూ ద్విచక్రవాహనాల రాకపోకలను నిషేధించినట్టు టీటీడీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు జరగనున్నాయి. గరుడసేవను దృష్టిలో పెట్టుకుని అక్టోబరు ఏడో తేదీ రాత్రి తొమ్మిది నుంచి తొమ్మిదో తేదీ ఉదయం ఆరు గంటల వరకు ఘాట్లలో ద్విచక్రవాహనాలు అనుమతించరు.

రూ.1.78కోట్లకు దంపతుల ఐపీ

తిరుపతి(లీగల్), సెప్టెంబరు 2: తిరుపతి తాతయ్యగుంటలో కాపురం ఉంటున్న చిన్నగొట్టిగల్లు మండలం నల్లపరెడ్డిగారిపల్లెకు చెందిన దంపతులు వి.ఇందిర, వి.చెంగారెడ్డిలు తిరుపతి అడిషనల్ సివిల్‌జడ్జి కోర్టులో రూ.1.78 కోట్లకు ఐపీ దాఖలు చేశారు. న్యాయవాదులు కె.కోటేశ్వరరెడ్డి, పీసీ మురళిబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పిటిషనర్‌దారులు కామధేను ఎంటర్‌ప్రైజెస్ పేరుతో హ్యాపీ హెల్త్ ఇండియా ఆర్గానిక్ ప్రొవిజన్స్ వ్యాపారం నిర్వహిస్తుండేవారు. వ్యాపార అభివృద్ధి కోసం అప్పులు చేశారు. దీంతోపాటు ప్రైవేటు చిట్స్, తండలు వ్యాపారాన్ని నిర్వహించారు. చీటీలు పాడి డబ్బులు తీసుకున్నవారు తండలకు తీసుకున్న వారు డబ్బులు చెల్లించకపోవడంతో వీరు తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తీసుకున్న వారి నుంచి ఒత్తిడి తీవ్రంకావడంతో ఐపీ దాఖలు చేశారు. ఇందులో 17మందిని ప్రతివాదులుగా చూపించారు.

విజయవాడలో తిరుపతి విద్యుత్ ఉద్యోగుల సేవలు



విజయవాడ భవానీపురంలో జరుగుతున్న పనుల్లో తిరుపతి ఉద్యోగులు

తిరుపతి(ఆటోనగర్), సెప్టెంబరు 2: విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు, వరదలకు అస్తవ్యస్తంగా మారిన విద్యుత్ సరఫరాను తిరుపతి సర్కిల్ బృందాలు పునరుద్ధరిస్తున్నాయి. సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోష రావు ఆదేశాలమేరకు సోమవారం తిరుపతి సర్కిల్, తిరుపతి రూరల్ డివిజన్ ఈఈ ఎస్.వాసురెడ్డి ఆధ్వర్యంలో మూడు బృందాలు విజయవాడ భవానీపురంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. సోమవారం విజయవాడ నుంచి ఈఈ వాసురెడ్డి మాట్లాడుతూ.. పురవీధుల్లో వరదల కారణంగా నీటమునిగిన ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రవాహం తగ్గిన వెంటనే మరమ్మతులు చేశామని తెలిపారు. తనతోపాటు డీఈఈ సతీష్, ఏఈలు టి.నాగరాజు, కుమార్‌బాబు, మునికుమార్, ప్రశాంత్‌లతోపాటు 30 మంది వోఅండ్ఎం ఉద్యోగులు పాల్గొన్నారని ఆయన చెప్పారు.

పలు రైళ్ల రద్దు

దారి మళ్లింపుతో ఆలస్యంగా నడిచిన మరికొన్ని

తిరుపతి(సెంట్రల్), సెప్టెంబరు 2: విజయవాడలో కురిసిన భారీవర్షాలకు సోమవారం పలు రైళ్లు రద్దవగా, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను దారిమళ్లించారు. మరో మూడు రైళ్లు నిర్ణయించిన సమయంకంటే ఆలస్యంగా నడిచినట్లు అధికారులు తెలిపారు. తిరుపతి నుంచి విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు రోజువారీగా రాకపోకలు నిర్వహించే తిరుమల, పూరి, కృష్ణా, కాకినాడ, హౌరా ఎక్స్‌ప్రెస్‌లు, విశాఖపట్టణం స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రద్దయ్యాయి. సికింద్రాబాదు-తిరుపతి మధ్య నడిచే పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను నడికుడి, గుంటూరు, తెనాలి మీదుగా దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం తిరుపతినుంచి సికింద్రాబాదుకు మధ్యాహ్నం 3.20 గంటలకు బయల్దేరాల్సిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్(20702) రాత్రి 8.15 గంటలకు బయల్దేరింది. తిరుపతి-సికింద్రాబాద్ మధ్య నడిచే సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం3.35గంటలకుబయల్దేరాల్సి ఉండగా, సాయంత్రం 6.05 గంటలకు బయల్దేరింది. అలాగే తిరుపతి-హిస్సార్‌ల మధ్య నడిచే స్పెషల్ ఎక్స్‌ప్రెస్(04718) రాత్రి 11.45 గంటలకు బయల్దేరాల్సి ఉండగా, మంగళవారం వేకువజామున బయల్దేరినట్లు అధికారులు తెలిపారు. స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేశామని స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ చెప్పారు. రద్దయిన రైలు ప్రయాణికులకు రైల్వే నిబంధనల మేరకు పూర్తి రీఫండ్ చేస్తున్నామన్నారు.

భక్తి పేరుతో భూ కబ్జా: సీపీఎం



ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కొండూరువాసులు

సూళ్లూరుపేట, సెప్టెంబరు 2: తడ మండలం కొండూరులో భక్తి ముసుగులో దొంగ బాబాలు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారంటూ సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు మాట్లాడుతూ... కొండూరు పంచాయతీ సుందరపురం సర్వే నెం.148లో రహదారి పక్కనే ఉన్న గుంట పోరంబోకును ఓ దొంగబాబ కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఆ బాబాకు గ్రామంలో కొందరు తెర వెనుక సహకరిస్తున్నారన్నారు. విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ఏవో రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.లక్ష్మయ్య, రియాజ్, మునెయ్య, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దొరవారిసత్రం మండలంలోని శ్రీధనమల్లి పంచాయతీ కుమ్మరకండ్రిగ గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. గిరిజన కాలనీకి, శ్మశానికి రోడ్డు వసతి కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తమ కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం ఏవోకు వినతిపత్రం అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గూడూరు, సెప్టెంబరు 2: ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావేదికలో అందించే అర్జీలను స్వయంగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులకు పరిష్కరించాలని సూచిస్తున్నామన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో భాగస్వాములు కండి



విద్యార్థులకు సూచనలిస్తున్న సీఐ

దొరవారిసత్రం, సెప్టెంబరు 2: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం దొరవారిసత్రం బీసీ గురుకుల కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైం, ర్యాగింగ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన డ్రగ్స్ వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. కొందరు స్వార్థపరులు అక్రమంగా సంపాదించడానికి గ్రామాల్లో డ్రగ్స్ విక్రయాస్తున్నారన్నారు. విద్యార్థుల డ్రగ్స్ విక్రయాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చెడు వ్యసనాలకు ఆలోచనలు రానీయకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇటువంటి గురుకుల పాఠశాలలో చదివి దొరవారిసత్రం ఎస్ఐగా పనిచేస్తున్న అజయ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలి

పెళ్లకూరు, సెప్టెంబరు 2: వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గణనాథుడి విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మట్టి విగ్రహాల ఏర్పాటు చేసుకొని శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు.

రెండు గడ్డివాముల దగ్ధం



పెళ్లకూరు, సెప్టెంబరు 2: మండలంలోని చింతలపూడి పంచాయతీ లక్ష్మీనాయుడు కండ్రిగలో పశువుల మేతకోసం సిద్ధం చేసుకున్న రెండు గడ్డివాములు సోమవారం దగ్ధమయ్యాయి. స్థానికుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన రైతులు చెన్నపట్నం మునికన్నయ్య, మస్తాన్ ఇటీవల వరి కోతలు పూర్తి చేసుకొని 700 గడ్డి మోపులతో వాములు సిద్ధం చేసుకున్నారు. గడ్డివాములపై ఉన్న 11కేవీ విద్యుత్ లైన్ నుంచి నిప్పు రవ్వలు పడడంతో మంటలు వ్యాపించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి, వెంకటగిరి నుంచి వచ్చిన అగ్నిమాపక వాహనాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. అప్పటికే రెండు వాములు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.

6న ఖాళీ టిన్నుల విక్రయానికి సీల్డ్ టెండర్ల ఆహ్వానం

తిరుమల, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాల్లో నెయ్యి, నూనె, జీడిపప్పు ప్యాకింగ్‌కు వినియోగించిన ఖాళీ టిన్నుల విక్రయానికి టీటీడీ సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తోంది. టెండర్ పొందిన వారు టీటీడీ వినియోగించిన ఖాళీ టిన్నులను సేకరించవచ్చు. తిరుపతిలోని హరేకృష్ణ రోడ్డులోని మార్కెటింగ్ వేలం కార్యాలయంలో సీల్డ్ టెండర్లు ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు అందజేయాల్సిఉంటుంది. ఇతర వివరాలకు 0877 2264429 నెంబరును సంప్రదించాలని టీటీడీ సూచించింది.

సీమ విద్యా దాహాన్ని తీర్చిన ఎస్వీయూ

70వ వార్షికోత్సవంలో ఇన్‌చార్జి వీసీ అప్పారావు



జ్యోతి ప్రజ్వలనలో వీసీ తదితరులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 2: రాయలసీమ ప్రాంత విద్యా దాహాన్ని తీర్చిన ఘన చరిత్ర వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఉందని ఆ వర్సిటీ ఇన్‌చార్జి వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు అభిప్రాయపడ్డారు. ఎస్వీయూ 70వ వార్షికోత్సవం సోమవారం శ్రీనివాసా ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు విభాగాలతో ఆరంభమై నేడు 70కి పైగా కోర్సులతో యూనివర్సిటీ అభివృద్ధి చెందిందన్నారు. నాడు స్థాపకుల కలల్ని నేడు యూనివర్సిటీ సాకారం చేసే దిశగా సాగుతోందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పటిష్ఠంగా అమలు చేస్తున్నామన్నారు. కాలానుగుణంగా డేటా సైన్స్ కోర్సును ప్రారంభించామన్నారు. త్వరలో నేషనల్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. దీని ద్వారా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. విద్యార్థుల స్కిల్ డేటాను డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పాలనలో వేగం తీసుకొస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఫీజు చెల్లింపునకు ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. రిటైర్డు ఉద్యోగుల కోసం వెబ్‌సైట్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలో ఉద్యోగుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగులు క్రమశిక్షణతో, నిజాయితీతో పని చేయాలని కోరారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

ప్రమాదకరంగా ఫ్లెక్సీలు

- ఇష్టారాజ్యంగా ఏర్పాటు
- పట్టించుకోని అధికారులు



ఎన్‌జేఆర్ సర్కిల్ వద్ద కింద పడిపోయిన ఫ్లెక్సీ - ఆర్ అండ్ బీ అతిథిగృహం వద్దఆ ప్రమాదకరంగా ఫ్లెక్సీ ఫ్రేం

వెంకటగిరి టౌన్, సెప్టెంబరు 2: ప్లాస్టిక్, ఫ్లెక్సీల నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం విఫలమవుతూనే ఉంది. రోజురోజుకు అవి రెండింతలుగా పెరిగి పర్యావరణం దెబ్బతినే స్థాయికి చేరుతోంది. అరికట్టాల్సిన అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, కాశీపేట, పాతబస్టాండ్, రాపూరు క్రాస్, క్రాస్ రోడ్డు, కైవల్యానది నుంచి రైల్వేస్టేషన్ డివైడర్ మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటి వలన తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈదురు గాలులతో ఫ్లెక్సీలు చిరిగి నేలకొరిగాయి. ఆర్ అండ్ బీ అతిథి గృహం డివైడర్ వద్ద ఉన్న ఫెక్సీ నేల కొరగడంతో వాహనదారుడికి స్వల్ప గాయాలయ్యాయి. పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై పలువురు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని తెలుస్తోంది. అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలకు జరిమానా విధించవచ్చు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని గతంలో కౌన్సిలర్ ఆరి శంకరయ్య సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుని అనధికార ఫ్లెక్సీల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రాజా వీధిలో ట్రాఫిక్ జాం

అసలే ఇరుకు... రోజూ చిరాకు!

వెంకటగిరి టౌన్, సెప్టెంబరు 2: పెరిగిన వాహనాలు, జనాభాకు అనుగుణంగా పట్టణం రహదారుల్ని విస్తరించాల్సి ఉంది. పట్టణంలో ఆక్రమణలతో రహదారులు కుచించుకుపోయాయి. దీంతో వాహనదారులు, పాదచారులకు తీవ్ర అసౌకర్యంగా మారుతోంది. ఇరుకైన రోడ్లలోనే వాహనాలు నిలపుతున్నారు. పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల ఎదురుగా వాహనాలు కానరాకుండా కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా రాజావీధి, పోలేరమ్మ ఆర్చి సెంటర్, పాత బస్టాండ్, తూర్పువీధి, కాశీపేట, దక్షిణపు వీధులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టుబడిన సముద్ర వానపాములు

- అటవీశాఖ అధికారులకు అప్పగింత



ఫారెస్టు అధికారులకు వానపాములను అప్పగిస్తున్న ఎస్ఐ

ఉలవపాడు, సెప్టెంబరు 2: రొయ్యల ఉత్పత్తి కేంద్రాల్లో ఉపయోగించే వానపాములు, సముద్ర ఎర్రలు(బ్లడ్ వామ్స్)ను అక్రమంగా తరలిస్తుండగా సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ అంకమ్మ కథనం మేరకు సూళ్లూరుపేట నుంచి ఒంగోలుకు 30 కిలోల వానపాములను కారులో తరలిస్తుండగా ఉలవపాడు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా పట్టుపడినట్లు ఆయన తెలిపారు. వీటిని రొయ్యల హేచరీస్‌లో ఫీడింగ్ కోసం వాడతారని, పట్టుబడిన వాటి విలువ సుమారు రూ.50,000 ఉంటుందని తెలిపారు. వీటిని సూళ్లూరుపేట ఫారెస్టు డివిజన్ రేంజర్ టి.నరసింహారావుకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

మహా నవావరణ హోమపూజలు



గూడూరు అర్బన్, సెప్టెంబరు 2: స్థానిక సీఆర్‌రెడ్డి కల్యాణమండపంలో సోమవారం సాయి సత్సంగ నిలయం ఆధ్వర్యంలో 700వ మహా నవావరణ హోమపూజలను వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కోట సునీల్‌కుమార్ మాట్లాడుతూ లోకశాంతి కోసం అనేక ప్రాంతాల్లో మహా నవావరణ హోమం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 699 నవావరణ హోమాలను పూర్తి చేశామన్నారు. సోమవారం 700వ హోమాన్ని నిర్వహించామన్నారు. ప్రకాశం, గిరీష్‌రెడ్డి, సాయిమహేష్, చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి వీల్‌చైర్ పంపిణీ

గూడూరు, సెప్టెంబరు 2: మండలంలోని సంతదాసుపల్లిలో సోమవారం గ్రామానికి చెందిన దివ్యాంగుడికి రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీల్‌చైర్‌ను అందజేశారు. అమరయ్యనాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఐలను కలిసిన బీజేపీ నాయకులు

గూడూరు, సెప్టెంబరు 2: గూడూరు రెండో పట్టణ సీఐగా శ్రీనివాసరావు, రూరల్ సీఐగా కిషోర్‌బాబు ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో సోమవారం పట్టణ బీజేపీ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఆరికట్ల బాలకృష్ణమనాయుడు, దయాకర్, శ్రీనివాస్, సురేష్‌బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

గూడూరు అర్బన్, సెప్టెంబరు 2: స్థానిక ఏరియా ఆస్పత్రిలో సోమవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పి.దేవసేనమ్మ పుట్టినరోజు సందర్భంగా రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు షంషేర్, ముని, సాయి, కబీర్, ఇమ్రాన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం కాదు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఏర్పేడు, సెప్టెంబరు 2: జియో పరిశ్రమ కోసం భూములిచ్చిన వారికి పరిహారం కాకుండా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఏర్పేడు మండల వికృతమాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం జియో పరిశ్రమ కోసం భూసేకరణ చేసిందన్నారు. కానీ పరిహారం విషయంలో రైతులకు అన్యాయం చేశారని వాపోయారు. తాము కోర్టును ఆశ్రయించగా పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని 2023లో ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు. కరీముల్లా, వెంకటముని, రమేష్, చలపతి, మురగప్పన్ తదితరుల పాల్గొన్నారు.

బాలయ్య, పవన్ బాటలో నడుద్దాం



మొక్కను నాటుతున్న టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 2: సినిమా రంగంతో పాటు సామాజిక సేవల్లో భాగస్వాములు అవుతున్న నందమూరి బాలకృష్ణ, పవన్ కల్యాణ్ అడుగుజాడల్లో నడుద్దామని టీడీపీ బీసీ విభాగం నాయకులు అన్నారు. బాలకృష్ణ నటజీవితం 50 ఏళ్లు పూర్తయిన, పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా తొట్టంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మిన్నల రవి, ఉమేష్‌రావు, బుజ్జి, కోట చంద్రశేఖర్, భాస్కర్, మణి, వెంకటేశ్వర్లు, సునీత్, హేమభూషణ్, షేక్ జిలానీ, గణేష్ శివ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.06 కోట్లు

తిరుమల, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4.06 కోట్లు లభించింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించగా టీటీడీ సోమవారం ఉదయం ప్రకటించింది. ఆదివారం 74,498 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. 25,355 మంది తలనీలాలు సమర్పించారు.

ప్రజాకర్షణ కలిగిన నాయకుడు పవన్: ఎమ్మెల్యే విజయశ్రీ



తడ పట్టణంలోని కేజీబీవీలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ - సూళ్లూరుపేటలో కేక్ కటింగ్ - గూడూరులో మొక్కనాటుతున్న జనసైనికులు

తడ, సెప్టెంబరు 2: రాష్ట్రంలో ప్రజాకర్షణ నాయకుడిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యే విజయశ్రీ కొనియాడారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ పుట్టిన రోజు సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలను ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టి మొక్కలు నాటారు. స్థానిక బస్టాండ్ కూడలిలో అన్నదానం నిర్వహించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్, టీడీపీ నాయకులు మురళీరెడ్డి, రమేష్, శ్రీధర్‌తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లి: డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలను బాలాయపల్లిలో జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. గూడూరు ఏరియా ఆస్పత్రి సహకారంతో బాలాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు

గూడూరు: డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలను సోమవారం గూడూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పీఎస్ఆర్ పార్కులో జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు టి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మోహన్, నాగార్జున, సాయి, వెంకటేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు: మండలంలోని లింగవరం, గుమ్మళ్లదిబ్బల్లో జనసేన నాయకులు కార్తీక్, మహేష్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పుట్టినరోజును పురస్కరించుకుని జెండాలను ఆవిష్కరించారు.

సూళ్లూరుపేట: జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు వద్ద టీడీపీ జిల్లా కార్యదర్శి వి.సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అ నంతరం అన్నదానం చేశారు. జనసేన నాయకులు మాబాషా, గిరిబాబు రమణ, దాస్, కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు నాపా మునిరాజా, రమేష్ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: పట్టణంలోని జువ్వలపాళెం క్రాస్‌రోడ్డులో డిప్యూటీ సీఎం పవన్ జన్మదినం సందర్భంగా జనసేన నాయకులు అట్ల కృష్ణారావు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయశ్రీ హాజరయ్యారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఎస్.విజయ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, నెలవల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కోట: పట్టణంలోని శ్రీలక్ష్మమ్మకాలనీలో సోమవారం ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు ఘనంగా జరుపుకున్నారు.అల్లంబాబు, మునిగిరీష్, డాక్టర్ తిరుమలశెట్టి కోటేశ్వర రావు, ఎం.మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వాకాడు: పట్టణంలో ఎన్ఆర్ఐ ఏ.బాలసుబ్రహ్మణ్యం, బి.సుబ్రహ్మణ్యం రెడ్డి, శివకుమార్ ఆధ్వర్యంలో, కల్లూరులో డి.జనార్దన రెడ్డి ఆధ్వర్యంలో, వాకాడులో ఆర్.శివకోటి ఆధ్వర్యంలో ఆలయాల్లో పూజలు, కేక్ కటింగ్, అన్నదానాలు జరిగాయి. ఎస్.విజయశేఖర్‌రెడ్డి, కె.నందగోపాల్ రెడ్డి, పి.పురుషోత్తమరెడ్డి, బి.ప్రమీల, కుంచం దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ ప్రజాసంక్షేమ పథకాలు చిరస్మరణీయం



కిలివేటి ఆధ్వర్యంలో అన్నదానం - గూడూరులో నివాళులర్పిస్తున్న మేరిగ మురళీధర్ దితరులు

నాయుడుపేట టౌన్, సెప్టెంబరు 2: ప్రజారంజకమైన సంక్షేమ పథ కాలను అమలు చేసిన ఘనత దివంగత సీఎం వైఎస్‌కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట ఆర్టీసీ కూడలిలో సోమవారం వైఎస్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నాయకులతో కలసి అన్నదానం చేశారు. కె.దీపిక, దనలక్ష్మీ, టి.సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు అర్బన్: దివంగత సీఎం వైఎస్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేడ్కర్ నగర్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎం.విజయ్‌కుమార్‌రెడ్డి, బి.శ్రీనివాసులు, యామిని, బి.విజయ్‌కుమార్,సుబ్బారావు, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: దివంగత సీఎం వైఎస్ వర్ధంతి సందర్భంగా ఆయనకు సూళ్లూరుపేట వైసీపీ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ ఎ.అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ చిన్ని సత్యనారాయణ, నాయకులు వేణుయాదవ్, శ్రీధర్, యుగందర్, వి.బాబురెడ్డి, ఏ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి టౌన్:దివంతగత సీఎం వైఎస్ వర్ధంతి సందర్భంగా కౌన్సిలర్ డిల్లీబాబు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ వంటి పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచి పోయాయన్నారు. ఆరి శంకరయ్య, నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లి: స్థానికంగా ఉన్న వైఎస్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిశోర్ రెడ్డి, రాజారెడ్డి, గోపాల్ యాదవ్, మల్లెల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

తడ: మండలంలోని బోడిలింగాలపాడు వద్ద ఉన్న వైఎస్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఆర్ముగం, వెంకటకృష్ణారెడ్డి, సుందరరెడ్డి, కోదండం, హుస్సేన్, తిరుమలరెడ్డి, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోట: మండలంలోని కర్లపూడిలో సర్పంచ్ సన్నారెడ్డి చెంచురాఘవ రెడ్డి, పి.సురేంద్ర ఆధ్వర్యంలో, గూడలిలో వి.షనీల్‌రెడ్డి, పి.విజయసారథి రెడ్డి, వరదారెడ్డి ఆధ్వర్యంలో, కోట క్రాస్‌రోడ్డులో వైసీపీ మండల కన్వీనర్ పి.సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహాలకు నివాళి అర్పించారు.

మీ పంట.. ఈ-క్రాప్‌లో నమోదైందా?

- 15వ తేదీ వరకే అవకాశం

తిరుపతి(విద్య), సెప్టెంబరు 2: ఈ-పంటలో తమ పంటల వివరాలను ఖరీఫ్ రైతులు పెద్ద సంఖ్యలోనే నమోదు చేసుకున్నారు. మిగిలిన వారు కూడా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు. జిల్లాలో ఖరీఫ్‌లో సాగవుతున్న పంటల విస్తీర్ణం 53,886 హెక్టార్లు. ఇందులో 44,204 హెక్టార్లు ఈ-పంటలో నమోదవడం విశేషం. విపత్తుల్లో తక్షణ సాయం అందించేందుకు, నష్టపరిహారాలకూ, పంటల బాగోగుల అంచనాకూ ఈ-పంట పేరుతో యూనిఫైడ్ డిజిటల్ ప్లాట్‌ఫాం(యూడీపీ)లో ప్రభుత్వం నమోదు చేయిస్తోంది. రాయితీలు, ఇన్సూరెన్స్, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాల కోసం ఈ-పంటలో నమోదు చేసుకోవడం అవసరం. జిల్లా వ్యవసాయ అధికార యంత్రాంగం ఈ ప్రక్రియపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది.

నమోదు ఇలా...

- రైతులు తమ పంట వివరాలను గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందికి తెలియజేసి నమోదు చేయించాల్సి ఉంటుంది.
- సాగు చేసిన పంట రకం, విస్తీర్ణం, సర్వే నెంబరు, పాసుపుస్తకం, ఆధార్, సెల్‌ఫోన్ నెంబర్ వివరాలు అందజేయాలి.
- దీంతో భూమి జియో ఫెన్సింగ్ అవుతుంది.
- ఆ తర్వాత రైతు సేవాకేంద్రాల సిబ్బంది పొలానికి వెళ్లి పంట ఫొటోలు తీసి ఈ-పంటలో నమోదు చేస్తారు.
- నమోదైనట్లు ధ్రువపత్రం రైతుల సెల్‌ఫోన్‌లకు వస్తుంది.
- జిల్లాలో మొత్తం రైతు కుటుంబాలు - 4,22,705.
- సాగవుతున్న మొత్తం భూమి - 74,573 హెక్టార్లు.
- ఖరీఫ్ సీజన్‌లో సాగయ్యే భూమి- 53,886 హెక్టార్లు.
- వ్యవసాయ పంటలు - 24,553 హెక్టార్లు.
- హార్టికల్చర్ 26,745.4 హెక్టార్లు, మల్బరీ 101.5, సోషల్ ఫారెస్ట్రీ 2,486 హెక్టార్లు.
- ఇప్పటి వరకు నమోదు చేసుకున్న విస్తీర్ణం - 47,930.7 హెక్టార్లు.
- 2024 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు నమోదు చేసుకున్న రైతులు - 44,204
- ఇంకా నమోదు కావాల్సిన విస్తీర్ణం - 5,955.3 హెక్టార్లు.

15లోగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

సాగు చేస్తున్న ప్రతీ రైతూ ఈనెల 15లోగా ఈ-పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి. 19 నుంచి 24వ తేదీ వరకు సామాజిక తనిఖీకోసం రైతు సేవా కేంద్రాల్లో రైతుల నమోదు వివరాలను ప్రదర్శనకు ఉంచుతాం. 25 నుంచి 28వ తేదీ వరకు మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. 30వ తేదీ తుది జాబితా విడుదలవుతుంది.

- ప్రసాదరావు, జిల్లా వ్యవసాయాధికారి

మా భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారు

బాధితుడు మావిళ్లయ్య ఆవేదన

తిరుపతి (జీవకోన), సెప్టెంబరు 2: తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం రాయపేడు గ్రామ లెక్కల దాఖల సర్వే న ఎంబరు 356, 164/15లో ఉన్న 48సెంట్ల తమ భూమిని అదే గ్రామానికి చెందిన ఏయిమలై, దొరస్వామి, మణిలు కబ్జా చేయాలని చూస్తున్నారని మావిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతప్పుడు పత్రాలు సృష్టించి తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని వీరికి ఎమ్మెల్యే ఆదిమూలం అండదండలుఉన్నాయని ఆరోపించారు. తమకు సంబంధించిన అన్ని పత్రాలను పోలీసు అధికారులకు చూపించినా కూడా ఏ మాత్రం పట్టించుకోవడంలేదని భూకబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారన్నారు.గత20రోజుల క్రితం తమకుటుంబంపై మూకుమ్మడిగా దాడికిపాల్పడ్డారని కన్నీటిపర్యంతమయ్యారు. తాను ఇదేమండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నానని 2019 ఎన్నికల్లో తమ కుటుంబం టీడీపీకి మద్దతు పలికిందని అక్కసుతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తమపై కక్షకట్టి ఈ విధమైన చర్యలు పాల్పడుతున్నారని ఆరోపించార. కలెక్టర్‌కుకూడా విన్నవించామన్నారు. దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం మంత్రి నారా లోకేష్‌స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో లక్ష్మీకాంతం మునివేలుపాల్గొన్నారు.